



# నేటి దిక్సూచి

www.netidiksuchi.com

తెలుగు దినపత్రిక

TGTEL/25/A3190





ప్రచురణ. రంగారెడ్డి, సంపుటి:01 సంచిక :131 ఎడిటర్ పి. అలివేలు పేజీలు : 04, వెల. 2రూ/ శుక్రవారం- 04 - సెప్టెంబర్ - 2026

## ఏపీ, తెలంగాణలో వానలు.. అప్రమత్తంగా ఉండాలని ఐఎండీ హెచ్చరిక



- తెలుగు రాష్ట్రాల్లో వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ వెల్లడి
- 13 జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ
- ఏపీలో సెప్టెంబర్ 5 వరకు వర్షాలు కురిసే అవకాశం
- బంగాళాఖాతంలోకి మత్స్యకారులు వెళ్లవద్దని హెచ్చరిక

అమరావతి : తెలుగు రాష్ట్రాల్లో రానున్న కొన్ని రోజుల పాటు వర్షాలు కురిసే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ (ఐఎండీ) వెల్లడించింది. మధ్యప్రదేశ్ పరిసర ప్రాంతాల్లో కొనసాగుతున్న అల్పపీడన ప్రభావంతో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లో వర్షాలు కురుస్తాయని పేర్కొంది. ఈ మేరకు వాతావరణ శాఖ అధికారులు 13 జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ చేశారు. వాతావరణ శాఖ అంచనాల ప్రకారం, తెలంగాణలోని హైదరాబాద్, జగిత్యాల, కామారెడ్డి మిగతా..2లో

## యువత గొంతు నొక్కితే ప్రజలకు సమాధానం చెప్పాల్సిందే



- బిహార్‌లో పరీక్షా వ్యవస్థలో అవకతవకలకు
- వ్యతిరేకంగా విద్యార్థుల ఆందోళన
- పోలీసుల చర్యల్లో పలువురు విద్యార్థులు
- గాయపడ్డారని రాహుల్‌గాంధీ వ్యాఖ్య
- యువత గొంతును అణచివేసే ప్రభుత్వాలు
- ప్రజలకు సమాధానం చెప్పక తప్పదని హెచ్చరిక
- కాంగ్రెస్ ఎంపీ, లోక్ సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ

ఢిల్లి : బిహార్ లో పరీక్షా వ్యవస్థలో అవకతవకలు, ఉద్యోగ నియామకాల్లో పారదర్శకత కోసం ఆందోళన చేస్తున్న విద్యార్థులకు మిగతా..2లో

## ఎర్రగడ్డల ధరలు పైపైకే..!



- ఎర్రగడ్డల ధరలు రోజు రోజుకూ పెరుగుతూనే ఉన్నాయి.
- ప్రస్తుతం మార్కెట్‌లో కిలో ధర రూ.70కి చేరుకుంది.
- కిలో రూ.70కి విక్రయం

తిరుపతి: ఎర్రగడ్డల ధరలు రోజు రోజుకూ పెరుగుతూనే ఉన్నాయి. ప్రస్తుతం మార్కెట్‌లో కిలో ధర రూ.70కి చేరుకుంది. గత నెలతో పోలిస్తే కిలోపై రూ.30 వరకు పెరిగింది. ఉత్తరాంధ్రలో ఇటీవల భారీ వర్షాలు కురవడంతో పాటు దిగుబడి తగ్గిపోవడం ధరల పెరుగుదలకు ప్రధాన కారణమని వ్యాపారులు చెబుతున్నారు. తిరుపతి మార్కెట్‌కు రోజూ ఐదు నుంచి ఏడు లారీల సరకు వచ్చేదని.. పది రోజులుగా మూడు నుంచి

# 20కి పైగా అజెండా అంశాలు
# కొనసాగుతున్న మంత్రివర్గ సమావేశం

- సీఎం అధ్యక్షతన రాష్ట్ర మంత్రివర్గ సమావేశం
- 20కి పైగా అజెండా అంశాలతో సమావేశమైన రాష్ట్ర మంత్రివర్గం
- రైతులు, మత్స్యకారులు, సాగునీరు, అమరావతి, విద్యుత్ రంగాలపై కేబినెట్ దృష్టి
- సీఎం అధ్యక్షతన రాష్ట్ర మంత్రివర్గ సమావేశం ప్రారంభం
- సీఎం అధ్యక్షతన రాష్ట్ర మంత్రివర్గ సమావేశం ప్రారంభం



అమరావతి : 20కి పైగా అజెండా అంశాలతో ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన సచివాయంలో మంత్రివర్గ సమావేశం కొనసాగుతోంది. రైతులు, మత్స్యకారులు, అమరావతి, సాగునీరు, విద్యుత్, పారిశ్రామిక రంగాలకు సంబంధించిన కీలక ప్రతిపాదనలకు ఆమోదం లభించనున్నట్లు తెలుస్తోంది. తోతాపురి మామిడికి మద్దతు ధర కోసం మార్క్‌ఫెడ్‌కు రూ.281 కోట్ల నిధులు సమకూర్చుకునే ప్రతిపాదన, పొగాకు రైతులకు ఐదీ ద్వారా రూ.94 కోట్ల ఆర్థిక సాయం అంశాలు కేబినెట్ ముందుకు రానున్నాయి. మత్స్యరంగాన్ని ప్రోత్సహించేలా రిజర్వాయర్ కేజ్ కల్చర్ పాలసీ-2026 ముసాయిదాకు ఆమోదం తెలిపే అవకాశం ఉంది. 'అమరావతి సంగమం' నిర్మాణానికి రూ.759 కోట్ల 79 లక్షల పరిపాలనా అనుమతి ప్రతిపాదనపై కేబినెట్ నిర్ణయం తీసుకోనుంది. అమరావతిలో సిమెంట్ కాంక్రీట్ రోడ్ల స్థానంలో బీటీ రోడ్ల ఏర్పాటుకు సంబంధించిన ప్రతిపాదనపైనా చర్చ జరగనుంది. మిగతా..2లో

## కొత్త పింఛన్లు, స్థానిక ఎన్నికలు..
## మంత్రులతో లోకేశ్ కీలక చర్చ



- తెలుగుదేశం మంత్రులతో మంత్రి నారా లోకేశ్ బ్రేక్‌ఫాస్ట్ సమావేశం నిర్వహించారు.
- కొత్త పింఛన్లు, స్థానిక సంస్థల ఎన్నికలపై ప్రధానంగా చర్చించారు.
- అర్హులైన ప్రతి ఒక్కరికీ అక్టోబర్ నెల నుంచి దశల వారీగా కొత్త ఫించన్లు ఇవ్వాలని మంత్రి లోకేశ్ అన్నారు.

అమరావతి, సెప్టెంబర్ 3: తెలుగుదేశం మంత్రులతో మంత్రి నారా లోకేశ్ బ్రేక్‌ఫాస్ట్ సమావేశం నిర్వహించారు. మిగతా..2లో

## ఇరాన్‌పై అమెరికా నిఘా పూర్తిస్థాయిలో ఉందన్న ట్రంప్



- అవసరమైతే మరోసారి దాడి చేస్తామని హెచ్చరిక
- హర్మూజ్‌పై తమకు బలమైన పట్టు ఉందని వెల్లడి
- ఇరాన్ తాజా దాడుల్లో 18 మంది మృతి
- అమెరికా స్థావరాలపై ఇరాన్ ప్రతిదాడులు

ఢిల్లి : అమెరికా-ఇరాన్ మధ్య మరోసారి ఉద్రిక్తతలు పెరిగాయి. ఇరాన్‌పై తమ నిఘా ఎంత పకడ్బందీగా ఉందో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చెప్పారు. ఇరాన్‌లో ఏం జరుగుతుందో తమకు ఎప్పటికప్పుడు తెలుస్తోందన్నారు. అవసరమైతే ఎప్పుడైనా మరో దాడి చేసేందుకు అమెరికా సిద్ధంగా ఉందని స్పష్టం చేశారు. ఓవల్ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడిన ట్రంప్..

## భారత్‌కు 2027 ఉమెన్స్ ఛాంపియన్స్ ట్రోఫీ..
## శ్రీలంకకు రూ.188కోట్ల నష్టం

- మహిళల ఛాంపియన్స్ ట్రోఫీ ఆతిథ్య హక్కులను కోల్పోయిన శ్రీలంక
- ఈ మెగా టోర్నీని భారత్‌కు కేటాయిస్తూ ఐసీసీ బోర్డు నిర్ణయం
- లంక క్రికెట్‌లో ప్రభుత్వ జోక్యమే ఈ నిర్ణయానికి ప్రధాన కారణం
- ఈ పరిణామంతో శ్రీలంకకు 20 మిలియన్ డాలర్ల భారీ నష్టం
- గతంలో అండర్-19 ప్రపంచకప్‌ను కూడా ఇదే కారణంతో కోల్పోయిన లంక




ఢిల్లి : శ్రీలంక క్రికెట్‌కు ఐసీసీ భారీ షాక్ ఇచ్చింది. తొలిసారిగా నిర్వహించనున్న మహిళల ఛాంపియన్స్ ట్రోఫీ-2027 ఆతిథ్య హక్కులను శ్రీలంక నుంచి వెనక్కి తీసుకుంది. ఈ ప్రతిష్ఠాత్మక టోర్నమెంట్‌ను భారత్‌కు కేటాయిస్తున్నట్లు ఐసీసీ బోర్డు అధికారికంగా ప్రకటించింది. ఈ నిర్ణయంతో శ్రీలంక సుమారు 20 మిలియన్ డాలర్ల (సుమారు రూ. 188కోట్లు) ఆదాయాన్ని కోల్పోనుంది. శ్రీలంక క్రికెట్ (ఎస్ఎల్‌సీ) పాలనా వ్యవహారాల్లో మిగతా..2లో

## ఇది కోట్లాది మంది మనోభావాలతో ముడిపడింది
# వెంటనే చర్యలు తీసుకోవాలి'

- రాజ్యసభలో బీజేపీ నేత జేపీ నడ్డాకు కాంగ్రెస్ నేత మల్లికార్జున ఖర్గే లేఖ
- శుద్ధీకరణ అంశం కోట్లాది మంది మనోభావాలతో ముడిపడిన అంశంగా అభివర్ణన


2లో

ఢిల్లి : రాజ్యసభలో బీజేపీ నేత జేపీ నడ్డాకు కాంగ్రెస్ నేత, అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే లేఖ రాశారు. ఉత్తరాఖండ్ హల్ద్వానీలో జరిగిన 'శుద్ధీకరణ' ఘటనలో పాల్గొన్న వారిపై తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. వెంటనే వారిపై ఎఫ్ఐఆర్ నమోదు అయ్యేలా ఉత్తరాఖండ్ ముఖ్యమంత్రి పుష్కర్ సింగ్ ధామిని ఆదేశించాలని నడ్డాను కోరారు. రాజ్యసభలో ఈ అంశాన్ని లేవనెత్తినప్పుడు, విచారణ అనంతరం దోషులుగా తేలిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని నడ్డా ఇచ్చిన హామీని ఖర్గే ఈ సందర్భంగా గుర్తు చేశారు. శుద్ధీకరణ అంశం కేవలం తన వ్యక్తిగతమో, కాంగ్రెస్‌కు సంబంధించనదో కాదన్నారు.

## కొండా సురేఖపై కాంగ్రెస్ వేటు..
## మంత్రి పదవికి రాజీనామా చేయాలని ఆదేశం!



- మంత్రి పదవి నుంచి కొండా సురేఖను తొలగించాలని కాంగ్రెస్ అధిష్ఠానం నిర్ణయం
- సీఎం రేవంత్ రెడ్డిపై ఆమె కుమార్తె సుస్మిత పటేల్ చేసిన వ్యాఖ్యలే ప్రధాన కారణం
- నేడు సాయంత్రంలోగా రాజీనామా చేయాలని కొండా సురేఖకు డెడ్‌లైన్
- స్వయంగా తప్పుకోకపోతే బర్తరఫ్ చేయాలని సీఎంకు హైకమాండ్ ఆదేశాలు
- ఇప్పటికే గవర్నర్‌కు బర్తరఫ్ సిఫార్సు లేఖ పంపినట్లు ప్రచారం

హైదరాబాద్ : తెలంగాణ రాజకీయాల్లో కొన్ని రోజులుగా కొనసాగుతున్న ఉత్కంఠకు తెరపడింది. రాష్ట్ర అటవీ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖపై

## కొండా సురేఖను మంత్రి పదవి నుంచి బర్తరఫ్ చేయండి
# గవర్నర్ కు సీఎం రేవంత్ లేఖ

- తక్షణం కొండా సురేఖను బర్తరఫ్ చేయాలంటూ లేఖ పంపిన సీఎం
- రాజీనామాకు కొండా సురేఖ ససేమిరా అనడంతో బర్తరఫ్ నిర్ణయం
- ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడిగా చిన్నారెడ్డి కూడా తొలగింపు



హైదరాబాద్: రాష్ట్ర కాంగ్రెస్‌లో కొద్దిరోజులుగా నలుగుతున్న కొండా సురేఖ ఎపిసోడ్‌కు తెరపడింది. కొండా సురేఖను మంత్రివర్గం నుంచి బర్తరఫ్ చేయాలని సీఎం రేవంత్‌రెడ్డి గవర్నర్ శివ్ ప్రసాద్ శుక్లాకు లేఖను పంపారు. దీంతో మంత్రి కొండా సురేఖను కేబినెట్ నుంచి తొలగించడం ఖరారైంది. అంతకు ముందు కొండా సురేఖను మంత్రి పదవి నుంచి తొలగించేందుకు ఏఐసీసీ క్లియరెన్స్ ఇచ్చింది. రాజీనామాకు ససేమిరా : దీంతో తక్షణమే కొండా సురేఖను మంత్రి పదవి నుంచి బర్తరఫ్ చేయాలంటూ సీఎం రేవంత్ రెడ్డి గవర్నర్‌కు పంపిన లేఖలో స్పష్టం చేశారు. ఆ లేఖకు గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా ఆమోదం తెలిపితే కొండా సురేఖ మంత్రి పదవి నుంచి బర్తరఫ్ అవుతారు. కొండా సురేఖను మంత్రి పదవికి రాజీనామా చేయాలని కోరినా అందుకు ఆమె నిరాకరించింది. దీంతో బర్తరఫ్ చేయాలని ముఖ్యమంత్రి లేఖ రాశారు. దీంతో పార్టీలో జరిగిన నాటకీయ పరిణామాలకు తెరపడినట్లైంది. పీసీసీ సీరియస్ : పరకాల టికెట్ ఆశిస్తున్న మిగతా..2లో

## ఉమ్మడి మెదక్ జిల్లాపై
## సీఎం రేవంత్ పగబట్టారు



- మెదక్ జిల్లాలోని నర్సాపూర్ నియోజకవర్గంలో మాజీ మంత్రి హరీశ్ రావు పర్యటించారు.
- ఈ సందర్భంగా రెడ్డిపల్లి, మంతూరు గ్రామ శివారులో ఆగిపోయిన కాళేశ్వరం కాలువ పనులను మాజీ మంత్రి పరిశీలించారు.
- అక్కడే సెల్ఫీ దిగి సీఎం రేవంత్ రెడ్డికి పంపించారు.

మెదక్, సెప్టెంబర్ 3: జిల్లాలోని నర్సాపూర్ నియోజకవర్గంలో మిగతా..2లో

మొదటి పేజి తరువాయి

## ఏపీ, తెలంగాణలో వానలు.. అప్రమత్తంగా ఉండాలని ఐఎండీ హెచ్చరిక

సహా పలు జిల్లాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన జల్లులు కురిసే అవకాశం ఉంది. మరోవైపు, ఆంధ్రప్రదేశ్‌లోని కోస్తాంధ్ర, రాయలసీమ ప్రాంతాల్లో సెప్టెంబర్ 3 నుంచి 5వ తేదీ వరకు వర్షాలు కురుస్తాయని అధికారులు స్పష్టం చేశారు. ప్రస్తుతం ఈశాన్య మధ్యప్రదేశ్ పరిసరాల్లో అల్పపీడనం కొనసాగుతుండగా, దానికి అనుబంధంగా సముద్ర మట్టానికి 7.6 కిలోమీటర్ల ఎత్తు వరకు ఉపరితల ఆవర్తనం విస్తరించి ఉంది. దీనికి తోడు, మధ్యప్రదేశ్ నుంచి తూర్పు మధ్య బంగాళాఖాతం వరకు రుతుపవన ద్రోణి కూడా కొనసాగుతోందని, వీటి ప్రభావంతోనే వర్షాలు కురుస్తాయని అధికారులు వివరించారు. ఈ నేపథ్యంలో సెప్టెంబర్ 3, 4 తేదీల్లో మత్స్యకారులు చేపల వేట కోసం బంగాళాఖాతంలోకి వెళ్లవద్దని స్పష్టమైన హెచ్చరికలు జారీ చేశారు. ఈదురుగాలులు బలంగా వీచే అవకాశం ఉన్నందున, ప్రజలు విద్యుత్ స్తంభాలు, భారీ హోర్డింగ్‌ల కింద ఉండరాదని, అప్రమత్తంగా వ్యవహరించాలని అధికారులు సూచించారు. తిరుపతి: ఎర్రగడ్డల ధరలు రోజు రోజుకూ పెరుగుతూనే ఉన్నాయి. ప్రస్తుతం మార్కెట్‌లో కిలో ధర రూ.70కి చేరుకుంది. గత నెలతో పోలిస్తే కిలోపై రూ.30 వరకు పెరిగింది. ఉత్తరాంధ్రలో ఇటీవల భారీ వర్షాలు కురవడంతో పాటు దిగుబడి తగ్గిపోవడం ధరల పెరుగుదలకు ప్రధాన కారణమని వ్యాపారులు చెబుతున్నారు. తిరుపతి మార్కెట్‌కు రోజూ ఐదు నుంచి ఏడు లారీల సరకు వచ్చేదని.. పది రోజులుగా మూడు నుంచి నాలుగు లారీల సరుకు రావడమే కష్టంగా ఉందన్నారు.మరోవైపు ఎల్‌నినో కారణంగా చాలా ప్రాంతాల్లో పంట సాగు సరిగా లేకపోవడమూ మరో కారణమని తెలిపారు.

## ఎర్రగడ్డల ధరలు పైపైకే..!

నాలుగు లారీల సరుకు రావడమే కష్టంగా ఉందన్నారు.మరోవైపు ఎల్‌నినో కారణంగా చాలా ప్రాంతాల్లో పంట సాగు సరిగా లేకపోవడమూ మరో కారణమని తెలిపారు.

### హోటళ్లలో ఎర్రగడ్డల వంటకాలకు బ్రేక్

ధర భారీగా పెరగడంతో ఎర్రగడ్డల వంటకాలకు కొన్ని హోటళ్లలో బ్రేక్ పడింది. కొన్నిచోట్ల ఎర్రగడ్డల ఆధారిత వంటకాలను తాత్కాలికంగా మెనూ నుంచి తొలగించారు. బుధవారం తిరుపతిలోని పలు హోటళ్లలో ఆనియన్ దోసె పూర్తిగా కనిపించలేదు. సమోసా తయారీలోనూ క్యారెట్, క్యాబేజీ వాడుతున్నారు.

## భారత్‌కు 2027 ఉమెన్స్ ఛాంపియన్స్ ట్రోఫీ.. శ్రీలంకకు రూ.188కోట్ల నష్టం

కొనసాగుతున్న ప్రభుత్వ జోక్యమే ఈ నిర్ణయానికి ప్రధాన కారణం. ఐసీసీ నిబంధనల ప్రకారం, క్రికెట్ బోర్డుకు ఎన్నికైన పాలకవర్గం ఉండాలి. కానీ, శ్రీలంకలో ప్రస్తుతం ప్రభుత్వంచే నియమించబడిన 'ట్రాన్స్‌ఫర్మేషన్ కమిటీ' బోర్డు వ్యవహారాలను పర్యవేక్షిస్తోంది. దీనిపై ఐసీసీ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తోంది. ఈ నేపథ్యంలోనే ఆతిథ్య హక్కులను భారత్‌కు బదిలీ చేసింది. ఈ టోర్నమెంట్ 2027 ఫిబ్రవరి 14 నుంచి 28 వరకు ముంబై, వడోదర వేదికలుగా జరగనుంది. 'శ్రీలంక డైలీ మిర్రర్' కథనం ప్రకారం.. రాజకీయ జోక్యాన్ని పరిష్కరించుకుని, బోర్డు ఎన్నికలు నిర్వహించకపోతే ఆతిథ్య హక్కులను కోల్పోతారని ఐసీసీ కొన్ని నెలల క్రితమే శ్రీలంక క్రికెట్‌కు స్పష్టమైన హెచ్చరికలు జారీ చేసింది. అయితే, ఈ విషయాన్ని మధ్యంతర కమిటీ.. అక్కడి క్రీడా మంత్రిత్వ శాఖ లేదా అధ్యక్షుడు అనుర కుమార దిసనాయకే దృష్టికి తీసుకెళ్లలేదని ఆ కథనం పేర్కొంది. ఈ నిర్ణయం వల్ల పర్యాటకం, వాణిజ్య కార్యకలాపాల ద్వారా లభించే సుమారు 20 మిలియన్ డాలర్ల ఆదాయాన్ని శ్రీలంక కోల్పోనుందని అంచనా. లంక క్రికెట్‌లో ప్రభుత్వ జోక్యం కారణంగా ఆ దేశం మెగా టోర్నీలను కోల్పోవడం ఇది రెండోసారి. గతేడాది ఇదే కారణంతో 2024 పురుషుల అండర్-19 ప్రపంచకప్‌ను శ్రీలంక నుంచి దక్షిణాఫ్రికాకు ఐసీసీ తరలించింది. మూడేళ్ల వ్యవధిలో రెండు కీలకమైన ఐసీసీ ఈవెంట్‌లను కోల్పోవడం శ్రీలంక క్రికెట్‌కు పెద్ద ఎదురుదెబ్బగా విశ్లేషకులు భావిస్తున్నారు. ప్రస్తుతం లంక క్రికెట్ బోర్డులో రాజ్యాంగ సంస్కరణలు, కొత్త ఎన్నికల నిర్వహణపై దృష్టి సారించారు. ఇక, ఈ టోర్నమెంట్‌లో మొత్తం ఆరు జట్లు పాల్గొంటాయి. ఆస్ట్రేలియా, ఇంగ్లండ్, భారత్, న్యూజిలాండ్, దక్షిణాఫ్రికా జట్లు ఇప్పటికే అర్హత సాధించాయి. ఆరో స్థానం కోసం ఐసీసీ ర్యాంకింగ్స్‌లో ఆరు, ఏడు స్థానాల్లో ఉన్న వెస్టిండీస్, శ్రీలంక పోటీ పడనున్నాయి. ఆతిథ్య హక్కులు కోల్పోయినప్పటికీ, ర్యాంకింగ్స్ ఆధారంగా అర్హత సాధిస్తే ఈ టోర్నీలో ఆడే అవకాశం శ్రీలంకకు ఉంటుంది.

## ఇరాన్‌పై అమెరికా నిఘా పూర్తిస్థాయిలో ఉందన్న ట్రంప్

తాజా ఘర్షణ ఎక్కువ కాలం సాగదని అభిప్రాయపడ్డారు. ఇరాన్ కదలికలపై అమెరికాకు పూర్తి సమాచారం ఉందన్నారు. "వాళ్లు బాత్‌రూమ్‌కు వెళ్లినా మాకు తెలిసిపోతుంది" అంటూ అమెరికా నిఘా సామర్థ్యాన్ని వివరించారు. హర్మూజ్ జలసంధిపై తమకు బలమైన పట్టు ఉందని ట్రంప్ పేర్కొన్నారు. ఈ ప్రాంతంలో ఇరాన్ ఏర్పాటు చేస్తున్న రాడార్, క్షిపణి వ్యవస్థలను అమెరికా గుర్తించిందన్నారు. సముద్రంలో మైన్స్ వేసేందుకు ఇరాన్ సిద్ధం చేస్తున్న రాకెట్‌ను దాడిలో ధ్వంసం చేశామని చెప్పారు. తాజా అమెరికా దాడుల్లో ఇరాన్‌లో కనీసం 18 మంది చనిపోయారు. మరో 108 మంది గాయపడ్డారు. హర్మూజ్ సమీపంలోని కుహెస్తాక్‌లో జరిగిన వివాహ వేడుకపై కూడా దాడి జరిగినట్లు టెహ్రాన్ తెలిపింది. అమెరికా దాడులకు ప్రతిగా ఇరాన్ కూడా ఎదురుదాడులకు దిగింది. కువైట్, జోర్డాన్, యూఏఈ, బహ్రెయిన్, ఇరాక్‌లోని కుర్దిస్థాన్ ప్రాంతాల్లో ఉన్న అమెరికా స్థావరాలను లక్ష్యంగా చేసుకుంది. కువైట్‌లో ఇరాన్ నుంచి వచ్చిన క్షిపణి, డ్రోన్ దాడిని అడ్డుకున్నట్లు అక్కడి సైన్యం తెలిపింది.

## కొండా సురేఖపై కాంగ్రెస్ వేటు.. మంత్రి పదవికి రాజీనామా చేయాలని ఆదేశం!

కాంగ్రెస్ అధిష్ఠానం వేటు వేసింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై ఆమె కుమార్తె సుస్మిత పటేల్ చేసిన తీవ్ర విమర్శల నేపథ్యంలో, క్రమశిక్షణ చర్యల్లో భాగంగా మంత్రి పదవికి రాజీనామా చేయాలని సురేఖను హైకమాండ్ ఆదేశించింది. ఈ పరిణామంతో ఆమె కేబినెట్ నుంచి వైదొలగడం ఖాయమైపోయింది. గత కొంతకాలంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని లక్ష్యంగా చేసుకుని మంత్రి కొండా సురేఖ కుమార్తె సుస్మిత పటేల్ చేస్తున్న వ్యాఖ్యలు, ఆరోపణలు పార్టీలో తీవ్ర చర్చనీయాంశమయ్యాయి. ఈ వ్యవహారంపై టీపీసీసీ క్రమశిక్షణ కమిటీ విచారణ జరిపి, అధిష్ఠానానికి ఒక నివేదిక సమర్పించింది. ఈ నివేదికను, రాష్ట్ర పార్టీ నేతల అభిప్రాయాలను తీవ్రంగా పరిగణించిన కాంగ్రెస్ పెద్దలు, కొండా సురేఖను మంత్రి పదవి నుంచి తప్పించాలని నిర్ణయించారు. ఇందులో భాగంగా నేడు సాయంత్రంలోగా తన మంత్రి పదవికి రాజీనామా చేయాలని కొండా సురేఖకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ఒకవేళ ఆమె స్వయంగా తప్పుకోని పక్షంలో, తక్షణమే బర్తరఫ్ చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి సూచించినట్లు తెలుస్తోంది. ఇప్పటికే ముఖ్యమంత్రి కార్యాలయం నుంచి కొండా సురేఖ బర్తరఫ్‌కు సంబంధించిన సిఫార్సు లేఖ గవర్నర్‌కు చేరినట్లు కూడా ఊహాగానాలు వినిపిస్తున్నాయి. వాస్తవానికి, ఇటీవల ఢిల్లీ పర్యటనకు వెళ్లి వచ్చిన కొండా సురేఖ దంపతులు, అక్కడి పరిణామాలపై గురువారం మీడియా సమావేశంలో వివరణ ఇవ్వాలని భావించారు. అయితే, వారు స్పందించేలోపే అధిష్ఠానం ఈ కఠిన నిర్ణయం తీసుకోవడం రాజకీయ వర్గాల్లో కలకలం రేపింది. కొండా సురేఖ అనుచరులు, కార్యకర్తలు ఈ వార్తతో షాక్‌కు గురయ్యారు. మొత్తానికి, కొండా సురేఖ రాజీనామా చేస్తారా లేక బర్తరఫ్‌కు గురవుతారా అనే దానిపై సాయంత్రానికి స్పష్టత రానుంది.

## కొండా సురేఖను మంత్రి పదవి నుంచి బర్తరఫ్ చేయండి గవర్నర్ కు సీఎం రేవంత్ లేఖ

కొండా సుస్మిత చేసిన వ్యాఖ్యలు.. కొండాసురేఖను మంత్రివర్గం నుంచి తప్పించేందుకు కారణమయ్యాయనే హస్తం నేతలు అంటున్నారు. పరకాల సిట్టింగ్ మీాూ రేవూరి ప్రకాశ్ రెడ్డికే మళ్లీ టికెట్ ఇస్తానన్న సీఎం రేవంత్‌రెడ్డి ప్రకటనను సుస్మిత బహిరంగంగా సవాల్ చేశారు. రేవంత్‌రెడ్డితో పాటు కాంగ్రెస్‌లోని సీనియర్ నేతలపై అవినీతి ఆరోపణలు చేశారు. ఆ అంశంపై పలువురు కాంగ్రెస్ నేతలు పీసీసీకి ఫిర్యాదు చేశారు. పీసీసీ సూచన మేరకు మల్లు రవి నేతృత్వంలోని క్రమశిక్షణా కమిటీ ఆ విషయంపై దృష్టిసారించింది. సుస్మిత వ్యాఖ్యలపై పూరిస్థాయిలో విచారణ చేయాలని మల్లు రవిని, పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ ఆదేశించగా కొండా సురేఖకు షోకాజ్ నోటీసులు ఇచ్చారు. సుస్మిత వ్యాఖ్యలపై వివరణ తీసుకున్నారు. తన కుమార్తె స్వతంత్ర మహిళ అని పేర్కొన్న కొండా సురేఖ.. ఆ వ్యాఖ్యలకు తనకు ఎలాంటి సంబంధం లేదని తెలిపారు. ఆ వ్యాఖ్యలకి తాను బాధ్యురాలిని కాదని క్రమశిక్షణా కమిటీ ముందు వివరణఇచ్చారు. తనపై అవినీతి ఆరోపణలు లేవి సురేఖ వివరణ ఇచ్చినా.. క్రమశిక్షణా కమిటీ సంతృప్తి చెందలేదు. సుస్మిత వ్యాఖ్యలు పార్టీ ప్రతిష్టకు భంగం కలిగిందని తక్షణమే మంత్రివర్గం నుంచి తొలగించాలని ఏకగ్రీవంగా తీర్మానించి నివేదికను ఢిల్లీకి పంపింది. హస్తినలో మంతనాలు : తరువాత దిల్లీ వేదికగా హైడ్రామా సాగింది. సీఎం రేవంత్‌రెడ్డి, ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్‌గౌడ్ హస్తినలో పార్టీ హైకమాండ్ తో సమావేశమయ్యారు. పార్టీలో క్రమశిక్షణే ముఖ్యమని కఠిన చర్యలు తీసుకోకపోతే పార్టీలో తిరుగుబాట్లు పెరుగుతాయని అధిష్ఠానం పెద్దలకు నివేదించారు. దిల్లీ వెళ్లిన కొండా సురేఖ కూడా ఖర్గేను కలిసి తన వాదన వినిపించారు. తాను బీసీ సామాజికవర్గానికి చెందిన వారమని తమ కుటుంబానికి పెద్ద ఓటుబ్యాంక్ ఉందని చెప్పుకొచ్చారు. అయినా శాంతించని హైకమాండ్ రాజీనామా చేయాలని స్పష్టంచేసింది. సురేఖ అందుకు అంగీకరిచకపోవటంతో సీఎం రేవంత్ నేరుగా కొండా సురేఖను బర్తరఫ్ చేయాలని సిఫార్సు చేస్తూ గవర్నర్‌కి లేఖ పంపారు. "నన్ను బర్తరఫ్ చేయడాన్ని ఖండిస్తున్నా. నిర్ణయానికి ముందు నా వివరణ తీసుకోవాల్సింది. నా కుమార్తె వ్యాఖ్యలకు నన్నెలా బాధ్యురాలిని చేస్తారు?. నా కుమార్తె స్వతంత్ర మహిళ ఆమె వ్యాఖ్యలు ఆమెవే" - కొండా సురేఖ కీలక పదవుల్లో మార్పులు : రాష్ట్ర ప్రభుత్వం రెండు కీలక పదవుల్లో కూడా మార్పులు చేసింది. సిట్టింగ్ ఎమ్మెల్యే టి. మేఘారెడ్డిపై చేసిన వ్యాఖ్యల కారణంగా ప్రణాళికా సంఘం ఉపాధ్యక్ష పదవి నుండి జి.చిన్నారెడ్డిని తొలగించి, ఆ స్థానంలో హైదరాబాద్ మాజీ మేయర్ గద్వాల్ విజయలక్ష్మిని నియమించారు. అలాగే, తెలంగాణ రాష్ట్ర మహిళా కమిషన్ నూతన

## 20కి పైగా అజెండా అంశాలు - కొనసాగుతున్న మంత్రివర్గ సమావేశం

మొదటి పేజి తరువాయి

అమరావతి రైల్వే కనెక్టివిటీ, ఇన్నర్ రింగ్ రోడ్డు పనులపై కీలక నిర్ణయాలు తీసుకునే అవకాశం ఉంది. శాఖమూరులో స్టేట్ పబ్లిక్ లైబ్రరీ, ఆడిటోరియం, గుడ్ గవర్నెన్స్ సంస్థలతో 'అమరావతి సంగమం' నిర్మాణం చేపట్టనున్నారు. సాగునీరు, వరద పునరుద్ధరణకు సంబంధించి కృష్ణా, ఎన్టీఆర్, గుంటూరు, బాపట్ల జిల్లాల్లో 78 పనులకు రూ.6 కోట్ల24 లక్షలకు పైగా పరిపాలనా ఆమోదం, వ్యయానికి అనుమతిపై కేబినెట్ నిర్ణయం తీసుకోనుంది. కాలువల నిర్వహణ, సాగునీటి హక్కులపై చర్చ : వెలిగొండ టన్నెల్-2లో ఎదీవీ తొలగింపు పనులకు రూ.11కోట్ల 63 లక్షల మంజూరుపైనా ఆమోదం తెలపనుంది. కాలువల నిర్వహణ, సాగునీటి హక్కులకు సంబంధించిన



అంశాలపైనా చర్చ జరగనుంది. విద్యుత్ రంగంలో ఏపీ ట్రాన్స్‌కో మధ్యకాలిక రుణానికి రూ.950 కోట్ల ప్రభుత్వ గ్యారంటీ, సీలేరు కాంప్లెక్స్‌లో ఏపీ జెన్‌కోకు ఫైర్ ప్రికాషనరీ ఫీజు మినహాయింపు ప్రతిపాదనలు కేబినెట్ పరిశీలనకు రానున్నాయి. కడప జిల్లాలో సోలార్ పవర్ ప్రాజెక్టు : ఓక్ పంప్డ్ స్టోరేజ్ ప్రాజెక్టులో 800 మెగావాట్ల కేటాయింపు రద్దు, విండ్ సోలార్ హైబ్రిడ్ ప్రాజెక్టులో సామర్థ్యాల మార్పిడిపైనా నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది. ూూాణజూ రుణాలకు సంబంధించి జెన్‌కోకు కార్పొరేట్ గ్యారంటీలు ఇచ్చేందుకు అనుమతిపైనా చర్చించనుంది. పారిశ్రామిక మౌలిక వసతుల అభివృద్ధి, వివిధ ప్రభుత్వ సంస్థలకు భూ కేటాయింపులు, మార్కాపురంలో ఇంటిగ్రేటెడ్ కలెక్టరేట్ కాంప్లెక్స్ నిర్మాణం, కడప జిల్లాలో ాపీ-కుసుమ్ కింద సోలార్ పవర్ ప్రాజెక్టుకు సంబంధించిన ప్రతిపాదనలపైనా మంత్రివర్గం చర్చించి నిర్ణయాలు తీసుకోనుంది.

## కొత్త పింఛన్లు, స్థానిక ఎన్నికలు.. మంత్రులతో లోకేశ్ కీలక చర్చ

మొదటి పేజి తరువాయి

కొత్త పింఛన్లు, స్థానిక సంస్థల ఎన్నికలపై ప్రధానంగా చర్చించారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ అక్టోబర్ నెల నుంచి దశల వారీగా కొత్త ఫింఛన్లు ఇవ్వాలని మంత్రి లోకేశ్ అన్నారు. వచ్చిన దరఖాస్తులన్నింటినీ ఎప్పటికప్పుడు పరిష్కరించుకుంటూ కొత్త ఫింఛన్లు ఇవ్వాలని మంత్రులకు తెలిపారు. అలాగే, స్థానిక ఎన్నికలకు అంతా సిద్ధమవ్వాలని.. అన్ని స్థానాల్లో కూటమి అభ్యర్థుల్ని గెలిపించాలన్నారు. అక్టోబర్‌లోగా ఎన్నికల ప్రక్రియ పూర్తవుతుందని..ఎన్నికలు వాయిదా పడే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. కోర్టు పెండింగ్‌లో ఉన్నవి కూడా త్వరితగతిన పరిష్కరించుకుని అన్నింటిలో ఎన్నికలు జరిగేలా ప్రభుత్వం కృషి చేస్తోందని మంత్రి అన్నారు. తొలుత పురపాలికలు, తర్వాత ఎంపీటీసీ, జెడ్పీటీసీలు, ఆ తర్వాత పంచాయతీ ఎన్నికలు జరుగుతాయన్నారు. ఎన్నికలు వాయిదా పడాలన్న గొడ్డలి పార్టీ కుయుక్తులు పని చేయవని చెప్పుకొచ్చారు. స్థానిక ఎన్నికలు వాయిదా పడితే ఫైనాన్స్ కమిషన్ నిధులు ఆగి రాష్ట్రానికి నష్టం జరగాలనే కుట్రతో గొడ్డలి పార్టీ ఉందని మండిపడ్డారు. అన్ని కోర్టు కేసులను త్వరితగతిన పరిష్కరించుకుని అనుకున్న సమయానికి ఎన్నికలు నిర్వహించి తీరుతామని తేల్చిచెప్పారు. విద్యా శాఖను లక్ష్యంగా చేసుకుని ప్రత్యర్థులు పన్నుతున్న కుట్రల పట్ల తనతో పాటు సంబంధిత మంత్రులూ అప్రమత్తంగా ఉండాలని మంత్రి లోకేశ్ సూచించారు. విద్య, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, సంక్షేమ శాఖలు నిరంతరం అప్రమత్తంగా ఉంటూ కుట్రల్ని ధీటుగా తిప్పికొట్టాలని మంత్రి అన్నారు. మాట వినని అధికారుల్ని ఉపేక్షించేది లేదన్నారు. కొందరు అధికారుల పనితీరు శాఖకు, మంత్రికి చెడ్డపేరు తెచ్చేలా ఉంటే ప్రత్యామ్నాయ చర్యలు తీసుకోవాలన్నారు. ఒకరిద్దరు అధికారుల తీరు వల్లే ఇటీవల కొన్ని సమస్యలు ఉత్పన్నమయ్యాయని చెప్పుకొచ్చారు. వైద్య రంగానికి సంబంధించి ఎక్కడ ఏ చిన్న పొరపాటు జరిగినా సోషల్ మీడియాలో ప్రభుత్వాన్ని తప్పు పడుతూ కొందరు ట్రోల్ చేస్తున్నారని తెలిపారు. ఇలాంటి వాటిపైనా మంత్రులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. సెప్టెంబర్ 9న అధినేత చంద్రబాబుపై అక్రమ కేసులు బనాయించి అన్యాయంగా నిర్బంధించి 3ఏళ్లు



అవుతుందని, నాటి దుశ్చర్య నుంచి ఎన్నో సవాళ్లు ఎదుర్కొని రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్న తీరు అందరికీ గుర్తు చేసేలా సెప్టెంబర్ 9న ఓ కార్యక్రమానికి రూపకల్పన చేద్దామన్నారు. ఎల్‌నినో ప్రభావం వల్ల నీటి కొరత ఏర్పడే అవకాశం ఉన్నందున ముందస్తు ప్రణాళికలు, పొదుపు చర్యలతో సమస్యను అధిగమిద్దామని మంత్రులతో లోకేశ్

## ఉమ్మడి మెదక్ జిల్లాపై సీఎం రేవంత్ పగబట్టారు

మొదటి పేజి తరువాయి

మాజీ మంత్రి హరీశ్ రావు పర్యటించారు. ఈ సందర్భంగా రెడ్డిపల్లి, మంతూరు గ్రామ శివారులో ఆగిపోయిన కాళేశ్వరం కాలువ పనులను మాజీ మంత్రి పరిశీలించారు. అక్కడే సెల్ఫీ దిగి సీఎం రేవంత్ రెడ్డికి పంపించారు. అనంతరం హరీశ్ మాట్లాడుతూ.. ఉమ్మడి మెదక్ జిల్లాపై సీఎం రేవంత్ పగబట్టారని విమర్శించారు. ఈ ప్రభుత్వానికి పనులు చేయడం చేతకాదని వ్యాఖ్యానించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం పోగానే మూడేళ్ల నుంచి కాళేశ్వరం కాలువ పనులు నిలిచిపోయాయని అన్నారు. మల్లన్నసాగర్ నుంచి 17 కిలో మీటర్ల టన్నెల్ పనులు దీ=ూ హయాంలోనే 85 శాతం పూర్తి అయ్యాయని హరీశ్ చెప్పారు. కాళేశ్వరం 18, 19 ప్యాకేజీలతో సింగూరు ప్రాజెక్టు నింపుకోవడానికి ఆనాడు కేసీఆర్ ఆలోచన చేసి ఈ నిర్ణయం తీసుకున్నారని వివరించారు. ఈ నీటిని నిజాం సాగర్‌కు కూడా తీసుకెళ్లేలా ప్లాన్ చేశారని తెలిపారు. కానీ కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక కాళేశ్వరం కాలువను గజం కూడా తవ్వలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉమ్మడి మెదక్ జిల్లాలో కాంగ్రెస్ ప్రభుత్వం చెరువులు, కుంటలు, చెక్ డ్యామ్‌లను కట్టలేదని విమర్శించారు. ఉమ్మడి మెదక్ జిల్లాకు కాంగ్రెస్ పార్టీ తీవ్ర అన్యాయం చేస్తోందని మాజీ మంత్రి అన్నారు. 5 లక్షల ఎకరాలకు నీరు అందించే సంగమేశ్వర బసవేశ్వర పనులను నిలిపివేశారని అన్నారు. హల్దీ ప్రాజెక్టు, ఘనపురం ఆనకట్ట ఎత్తు పెంపు పనులను ఆపేశారని తెలిపారు. దుబ్బాకలో లిఫ్ట్ ఇరిగేషన్ పనులను 80 శాతం దీ=ూ హయాంలో చేయగా కేవలం 20 శాతం పనులు కూడా ఇంకా పూర్తికాలేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక మల్లన్నసాగర్, కొండపోచమ్మ సాగర్, రంగనాయక సాగర్ డెడ్ స్టోరేజీలకు చేరాయని అన్నారు. 50 కోట్ల రూపాయల నిధులు ఇస్తే 50 వేల ఎకరాలకు నీళ్లు ఇవ్వొచ్చని.. కానీ ఒక్క రూపాయి ఇవ్వడానికి కూడా ఈ ప్రభుత్వానికి మనసు రావట్లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆగిపోయిన కాళేశ్వరం పనుల దగ్గర నుంచి సెల్ఫీ తీసి సీఎం రేవంత్ రెడ్డికి పంపించానని.. వెయ్యి రోజుల పాలనలో ఏమేం పనులు ఆగిపోయాయో అవన్నీ సీఎంకి పంపిస్తామని హరీశ్ తెలిపారు. తక్షణమే కాళేశ్వరం కాలువల పనులకు నిధులు విడుదల చేయాలని.. రేవంత్ రెడ్డి కళ్లు తెరిచి సంగమేశ్వర బసవేశ్వర, ఘనపురం ఆనకట్ట ఎత్తు పనులు



## ఇది కోట్లాది మంది మనోభావాలతో ముడిపడింది- వెంటనే చర్యలు తీసుకోవాలి'

మొదటి పేజి తరువాయి

ఇది కోట్లాది మంది మనోభావాలతో ముడిపడిన అంశంగా అభివర్ణించారు. ఈ ఘటన జరిగి 24 రోజులు గడిచినప్పటికీ, ఇందులో పాల్గొన్న సంస్థలు, వ్యక్తులపై కనీసం ఫీ×= కూడా నమోదు చేయకపోవడం పట్ల ఖర్గే ఆశ్చర్యం వ్యక్తం చేశారు. "ఈ ఘటనలో అత్యంత అభ్యంతరకరమైన విషయం ఏంటంటే, నేను ప్రసంగించిన రామ్‌లీలా మైదాన్ వేదిక వద్ద భారత రాజ్యాంగ స్ఫూర్తికి, మానవ విలువలకు విరుద్ధంగా 'శుద్ధీకరణ' చేశారు. ఈ ప్రక్రియను అంటరానితనంతో ముడిపడి ఉందని సాధారణంగా భావిస్తారు." అని సెప్టెంబర్ 2న నడ్డాకు రాసిన లేఖలో ఖర్గే పేర్కొన్నారు. "ఈ సమస్య నా వ్యక్తిగత విషయానికో లేదా కాంగ్రెస్ అధ్యక్ష పదవికో పరిమితమైనది కాదని నేను స్పష్టంగా చెప్పదలుచుకున్నాను. ఇది రోజూ ఇలాంటి కఠిన పరిస్థితులను ఎదుర్కొంటున్న కోట్ల మంది ప్రజల మనోభావాలతో ముడిపడి ఉంది. అలాంటి తప్పులు చేసేవారికి తగిన గుణపాఠం చెప్పడం చాలా అవసరం. ఈ ఆగ్రహం కేవలం నాది మాత్రమే కాదు. ఆ కోట్లాది మంది ప్రజల ఆవేదన. ఇది సమాజంలోని ఒక నిర్దిష్ట వర్గాన్ని నేరుగా ప్రభావితం చేసే విషయం. అందుకే, ప్రభుత్వం దృష్టిని ఆకర్షించడానికి నేను ఈ విషయాన్ని సభలో కూడా లేవనెత్తాను. కాబట్టి, ఈ వాస్తవాలు, రాజ్యసభలో ఇచ్చిన హామీల నేపథ్యంలో హల్ద్వానిలో నా బహిరంగ సభ తర్వాత రామ్‌లీలా మైదాన్‌లో జరిగిన 'శుద్ధీకరణ'లో పాల్గొన్న వ్యక్తులు, సంస్థలపై ఫీ×= నమోదు చేసేలా ఉత్తరాఖండ్ ముఖ్యమంత్రిని ఆదేశించాలని నేను మిమ్మల్ని మరోసారి కోరుతున్నాను."



**మల్లికార్జున ఖర్గే, కాంగ్రెస్ అధ్యక్షుడు**

ఆగస్టు 8న హల్ద్వానీలోని రామ్‌లీలా మైదానంలో మల్లికార్జున ఖర్గే బహిరంగ సభ నిర్వహించారు. అనంతరం ఆగస్టు 11న కొందరు వ్యక్తులు అక్కడి సభావేదికను శుద్ధిచేశారన్న ఆరోపణలతో రాజకీయ వివాదం చెలరేగింది. ఈ విషయంపై ఆగస్టు 29న దిల్లీలో జరిగిన విలేకరుల సమావేశంలో రాహుల్ గాంధీ కీలక వ్యాఖ్యలు చేశారు. ఖర్గే బహిరంగసభ వేదికను శుద్ధి చేసి అంటరానితనాన్ని ప్రోత్సహించిన వ్యక్తులపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ చట్టం కింద కేసు నమోదు చేసేలా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆదేశాలు జారీ చేయాలని డిమాండ్ చేశారు. అయితే, రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలపై ఆయనపై ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలు షెడ్యూల్డ్ కులాలవర్గం వారి మనోభావాలను దెబ్బతీశాయని ఆరోపిస్తూ, వాల్మీకి వర్గానికి చెందిన అమిత్ కుమార్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. ఖర్గే నిర్వహించిన కార్యక్రమానికి కుల రంగు పులిమారనే ఆరోపణలపై రాహుల్ పై ఎఫ్ఐఆర్ నమోదు చేసినట్లు పోలీసులు వివరించారు. వివిధ వర్గాల మధ్య శత్రుత్వాన్ని ప్రేరేపించడం, మతపరమైన భావాలను దెబ్బతీసే ఉద్దేశపూర్వక చర్యలకు సంబంధించిన నిబంధనల కింద కేసు నమోదు చేశామని తెలిపారు. అలాగే, షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగల చట్టం 1989లోని నిబంధనలను కూడా ఇందులో చేర్చినట్లు పోలీసులు

## యువత గొంతు నొక్కితే ప్రజలకు సమాధానం చెప్పాల్సిందే

మొదటి పేజి తరువాయి

కాంగ్రెస్ అగ్రనేత, లోక్ సభ ప్రతిపక్షనేత రాహుల్ గాంధీ మద్దతు తెలిపారు. ఆందోళనకారులపై పోలీసులు వ్యవహరించిన తీరును తీవ్రంగా తప్పుబట్టారు. యువత గొంతును అణచివేసే ఏ ప్రభుత్వమైనా చివరికి ప్రజలకు సమాధానం చెప్పాల్సిందేనని బీజేపీని ఉద్దేశించి హెచ్చరించారు. పరీక్షల్లో అక్రమాలు, నియామక ప్రక్రియలో పారదర్శకత కోరుతూ పోలీసుల చర్యలను ఎదుర్కొన్న బిహార్ విద్యార్థులు, యువతను రాహుల్‌గాంధీ కలిశారు. ఈ సందర్భంగా వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం సామాజిక మాధ్యమం ఎక్స్ వేదికగా తన స్పందనను వెల్లడించారు. ద్యార్థులు తమ హక్కుల కోసం పారదర్శకమైన పరీక్షా విధానం కోసం మాత్రమే ఆందోళన చేశారని రాహుల్ గాంధీ పేర్కొన్నారు. అయితే వారిపై లాఠీచార్జ్ తో పాటు ఏకే-47, పిస్టళ్లతో కాల్పులు జరిగాయని ఆరోపించారు. ఈ ఘటనల్లో పలువురు విద్యార్థులు తీవ్రంగా గాయపడ్డారని తెలిపారు. సైన్యంలో చేరి దేశానికి సేవ చేయాలని కలలు కన్న ఓ యువకుడి కాలికి ఏకే-47 బుల్లెట్ తగిలిందని పేర్కొన్నారు. ఆ బుల్లెట్ అతడి కాలినే కాకుండా జీవితాంతం కన్న సైనికుడిగా మారాలన్న కలను కూడా ఛిద్రం చేసిందని ఆవేదన వ్యక్తం చేశారు.

### 'ఇంతటి బలప్రయోగం ఎందుకు?'

విద్యార్థుల కోరింది న్యాయమైన అవకాశాలు, పారదర్శకమైన పరీక్షా వ్యవస్థ, తమ హక్కులేనని రాహుల్ గాంధీ అన్నారు. ఇలాంటి డిమాండ్లతో నిరసన చేస్తున్న యువతపై లాఠీలు, తుపాకీ కాల్పులు జరపాల్సిన అవసరం ఏముందని ప్రశ్నించారు. ఈ ఘటనకు ప్రభుత్వమే బాధ్యత వహించాలని ఆయన డిమాండ్ చేశారు. కేవలం కొందరు కింది స్థాయి అధికారులపై నిందలు వేసి ప్రభుత్వం తన బాధ్యత నుంచి తప్పించుకోలేదని స్పష్టం చేశారు. ఇంతటి తీవ్ర బలప్రయోగం ఉన్నతస్థాయి ఆదేశాల ఫలితమైనా, లేదా పరిపాలనా వ్యవస్థ పూర్తిగా విఫలమైందనడానికి నిదర్శనమైనా కావచ్చని వ్యాఖ్యనించారు. బిహార్ ప్రభుత్వం ఎలాంటి నిర్ణయాలు తీసుకున్నా ఆందోళన చేస్తున్న యువతకు తాను అండగా ఉంటానని తెలిపారు. వారికి అవసరమైన ప్రతి సహాయాన్ని అందించేందుకు సిద్ధంగా ఉన్నానని హామీ ఇచ్చారు. యువత గొంతును అణచివేసే ఏ పాలన అయినా చివరకు ప్రజలకు సమాధానం చెప్పాల్సిందేనని, ఆ రోజు ఎంతో దూరంలో లేదంటూ బీజేపీని ఉద్దేశించి రాహుల్‌గాంధీ తీవ్ర వ్యాఖ్యలు చేశారు.

### పట్నాలో ఉద్రిక్త పరిస్థితులు

బిహార్‌లో విద్యార్థుల ఆందోళనలు ఆగస్టు మొదటి వారంలో



ప్రారంభమయ్యాయి. ఉపాధ్యాయ ఉద్యోగ నియామక పరీక్షను ఒకే దశలో నిర్వహించాలని, నియామక ప్రక్రియను పూర్తిగా పారదర్శకంగా చేపట్టాలని డిమాండ్ చేస్తూ ఉద్యోగార్థులు నిరసనలకు దిగారు. గత నెలలో ఆందోళనకారులు ముఖ్యమంత్రి నివాసం వైపు ర్యాలీగా వెళ్లేందుకు ప్రయత్నించడంతో పట్నాలో పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. పోలీసులు, నిరసనకారుల మధ్య తీవ్ర ఘర్షణ చోటుచేసుకుంది. ఈ క్రమంలో పోలీసులు బలప్రయోగం చేశారనే ఆరోపణలు వచ్చాయి. బిహార్ విద్యార్థుల ఉద్యమానికి వివిధ ప్రతిపక్ష పార్టీల నేతలు మద్దతు ప్రకటిస్తున్నారు. ఆర్ జేడీ వర్కింగ్ ప్రెసిడెంట్ తేజస్వీ యాదవ్ కూడా విద్యార్థుల డిమాండ్లకు మద్దతుగా నిలిచారు. తాజాగా రాహుల్‌గాంధీ వారిని స్వయంగా కలిసి సంఘీభావం ప్రకటించడంతో ఈ అంశం మరోసారి రాజకీయంగా ప్రాధాన్యం సంతరించుకుంది. ఇదిలా ఉండగా, రాహుల్ గాంధీపై ఉత్తరాఖండ్‌లోని హల్ద్వానీలో ఎఫ్ఐఆర్ నమోదైంది. దీనిని కాంగ్రెస్ కార్యకర్తలు ఉత్తరాఖండ్‌లోని పలు ప్రాంతాల్లో ఆందోళనలు చేపట్టారు. కేసును ఉపసంహరించుకోవాలని, శుద్ధీకరణ కార్యక్రమంలో పాల్గొన్న వారిపై ఎస్సీ, ఎస్టీ చట్టం కింద కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ నేతలు కూడా ఆ అంశంపై చట్టపరంగా,

## చెన్నూరు శివాలయం
# ఎదుట పురాతన రావిచెట్టు నరికివేత:
### భక్తుల తీవ్ర ఆగ్రహం, విచారణకు డిమాండ్



చెన్నూరు,: మంచిర్యాల జిల్లా చెన్నూరులోని ప్రసిద్ధ శ్రీ అగస్త్యేశ్వర స్వామి దేవాలయం ప్రాంగణంలో శతాబ్దాల చరిత్ర కలిగిన పవిత్ర రావిచెట్టును గుర్తుతెలియని వ్యక్తులు నరికివేయడం తీవ్ర కలకలం రేపింది. సుమారు 200 ఏళ్లకు పైగా భక్తుల పూజలు అందుకుంటున్న ఈ వృక్షాన్ని ఎవరి అనుమతితో తొలగించారంటూ స్థానిక ప్రజలు, భక్తులు తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. దేవాలయ చరిత్ర - భక్తుల మనోభావాలు చెన్నూరులోని అగస్త్యేశ్వర స్వామి క్షేత్రం ఎంతో ఆధ్యాత్మిక విశిష్టత కలిగినది.దాదాపు 410 సంవత్సరాల క్రితం జక్కేపల్లి సదాశివయ్య అనే బ్రాహ్మణ పూజారి ఆలయంలో వెలిగించిన 'అఖండ జ్యోతి' నాటి నుంచి నేటి వరకు వారి వంశస్థుల పర్యవేక్షణలో నిరంతరం దేదీప్యమానంగా వెలుగుతూనే ఉంది. అంతటి పవిత్రత కలిగిన ఆలయ ముఖద్వారం వద్ద ఉన్న 200 ఏళ్ల పురాతన రావిచెట్టును అకస్మాత్తుగా నరికివేయడం భక్తుల మనోభావాలను తీవ్రంగా గాయపరిచింది.

**అనుమతులు ఎవరిచ్చారు?**

ఆలయ అర్చకులు ఊళ్లో లేని సమయాన్ని చూసుకుని,ఎలాంటి ముందస్తు సమాచారం లేదా నోటీసులు ఇవ్వకుండా అత్యంత గుట్టుచప్పుడు కాకుండా చెట్టును నరికివేశారని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఇంతటి ప్రాచీన వృక్షాన్ని తొలగించడానికి అసలు అనుమతి ఇచ్చింది ఎవరనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. బాధ్యులపై కఠిన చర్యలకు డిమాండ్ ఈ ఘటనపై ఆలయ అర్చకులు, భక్తులు, స్థానిక ప్రజలు తీవ్ర నిరసన వ్యక్తం చేస్తున్నారు. పవిత్రమైన రావిచెట్టును నరికివేసిన వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలి. ఒకవేళ ప్రభుత్వ అధికారులు ఎవరైనా నిబంధనలకు విరుద్ధంగా అనుమతులు ఇచ్చి ఉంటే, వారిని వెంటనే విధుల్లోంచి సస్పెండ్ చేయాలి. ఈ ఘటన వెనుక ఉన్న అసలు కారణాలను అధికారులు వెంటనే విచారించి బహిర్గతం చేయాలి.

## సీనియారిటీ ప్రాతిపదికన
# సింగరేణి కార్మికులకు క్వార్టర్ల కేటాయింపు



మందమర్రి, : సింగరేణి మందమర్రి ఏరియాలో ఎన్‌సీడబ్ల్యూఏ ఉద్యోగులకు క్వార్టర్ల కేటాయింపు కోసం గురువారం స్థానిక సీఈఆర్ క్లబ్‌లో కౌన్సెలింగ్ నిర్వహించారు. ఉద్యోగుల సీనియారిటీని ప్రాతిపదికగా తీసుకుని నిబంధనల మేరకు పారదర్శకంగా కేటాయింపు ప్రక్రియ చేపట్టారు.మందమర్రి ఏరియా పరిధిలో మొత్తం 105 క్వార్టర్లు అందుబాటులో ఉండగా, వాటి కేటాయింపు కోసం 88 మంది ఎన్‌సీడబ్ల్యూఏ ఉద్యోగులు దరఖాస్తు చేసుకున్నారు. దరఖాస్తులను పరిశీలించిన అనంతరం ఉద్యోగుల సీనియారిటీ, అర్హతలను పరిగణనలోకి తీసుకుని కౌన్సెలింగ్ నిర్వహించారు. ఈ ప్రక్రియలో 24 మంది అర్హులైన ఉద్యోగులకు క్వార్టర్లు కేటాయించినట్లు అధికారులు తెలిపారు.ఉద్యోగులకు క్వార్టర్ల కేటాయింపులో ఎలాంటి అవకతవకలకు తావులేకుండా నిబంధనలను అనుసరించి కౌన్సెలింగ్ నిర్వహించినట్లు పేర్కొన్నారు. కేటాయింపు ప్రక్రియను ఉద్యోగుల సమక్షంలో పారదర్శకంగా చేపట్టి, అర్హత కలిగిన వారికి సీనియారిటీ ఆధారంగా క్వార్టర్లు కేటాయించారు. కౌన్సెలింగ్ కార్యక్రమాన్ని సీనియర్ పర్సనల్ ఆఫీసర్ కార్తీక్, ఓఎస్ (పర్సనల్ డిపార్ట్‌మెంట్) ఎం. రాయలింగు, మేనేజ్‌మెంట్ ట్రైనీ సివిల్ ఆర్. వీణతో పాటు పర్సనల్ డిపార్ట్‌మెంట్ సిబ్బంది పర్యవేక్షించారు. క్వార్టర్ల కేటాయింపు ప్రక్రియను సజావుగా నిర్వహించేందుకు అధికారులు అవసరమైన చర్యలు చేపట్టారు

# కన్నెపల్లిలో రహదారి వెంట మొక్కల పెంపకం



ఆసిఫాబాద్ : కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా కౌటాల మండలం కన్నెపల్లి గ్రామపంచాయతీ పరిధిలో గురువారం అవెన్యూ ప్లాంటేషన్ కార్యక్రమం నిర్వహించారు. కన్నెపల్లి నుంచి కనికి వెళ్లే ప్రధాన రహదారి వెంట మొక్కలు నాటారు. పచ్చదనం పెంపొందించడంతో పాటు పర్యావరణ పరిరక్షణ లక్ష్యంగా ఈ కార్యక్రమం చేపట్టారు. రహదారుల వెంట మొక్కలు నాటడం వల్ల పచ్చదనం పెరగడంతో పాటు భవిష్యత్‌లో ప్రయాణికులకు ఆహ్లాదకరమైన వాతావరణం ఏర్పడుతుందని సర్పంచ్ మోర్లె పార్వతి తెలియజేశారు. నాటిన మొక్కలను క్రమం తప్పకుండా సంరక్షిస్తామని, గ్రామపంచాయతీ పరిధిలో పచ్చదనం పెంపొందించే కార్యక్రమాలను మరింత విస్తృతం చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ మోర్లె సమత, పంచాయతీ కార్యదర్శి సాయికృష్ణ, ఎఫ్ఏ, మేట్, యువకులు, గ్రామపంచాయతీ లేబర్స్, ఉపాధి హామీ పథకం కూలీలు తదితరులు పాల్గొన్నారు.

# శివపూర్‌లో అంగన్వాడీ భవన ప్రారంభం..
### రజక సంఘం సమస్యలపై హామీ ఇచ్చిన ఎమ్మెల్యే హరీష్ బాబు





ఆసిఫాబాద్ : కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా కాగజ్‌నగర్‌లోని తన నివాసంలో రజక సమాజం సమస్యలను సిర్పూర్ శాసనసభ్యులు డా.పాల్వాయి హరీష్ బాబు దృష్టికి రజక సంఘం నాయకులు తీసుకెళ్లారు. ప్రభుత్వం హామీ ఇచ్చిన 250 యూనిట్ల ఉచిత విద్యుత్ అమలు కావడం లేదని, రజకులకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని కోరారు. వచ్చే వర్షాకాల అసెంబ్లీ సమావేశాల్లో ఈ సమస్యలను లేవనెత్తి పరిష్కారానికి కృషి చేస్తానని హరీష్ బాబు హామీ ఇచ్చారు.అదే రోజు బారెగూడ గ్రామపంచాయతీ పరిధిలోని శివపూర్‌లో నూతనంగా నిర్మించిన అంగన్వాడీ భవనాన్ని హరీష్ బాబు ప్రారంభించారు. కేంద్ర ప్రభుత్వ ఉపాధి హామీ పథకం నిధులతో రూ.12 లక్షల వ్యయంతో ఈ భవనాన్ని నిర్మించారు. సర్పంచ్ కోట వేణుగోపాల్‌తో కలిసి భవనాన్ని ప్రారంభించిన హరీష్ బాబు, పిల్లలు, గర్భిణీ మహిళలకు పౌష్టికాహార లోపం లేకుండా ఐసీడీఎస్ పథకాన్ని ప్రభుత్వం చేపడుతుందని, ప్రజలు దీన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. నిర్మాణంలో ఎదురైన ఆటంకాలను అధిగమించి పనులు పూర్తి చేసినట్లు సర్పంచ్ వెల్లడించారు. గ్రామపంచాయతీ బీటీ రోడ్డు రెన్యూవల్, శివపూర్ ప్రాథమిక పాఠశాల నూతన భవనం మంజూరు చేయాలని ఎమ్మెల్యేను కోరారు.

## అభివృద్ధి పనులు వేగవంతం చేయాలని
# అధికారులకు కలెక్టర్ హరిత ఆదేశం



ఆసిఫాబాద్ : కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలోని సమీకృత కలెక్టరేట్ భవనంలో గురువారం జిల్లా కలెక్టర్ కె.హరిత సమీక్ష సమావేశం నిర్వహించారు. సమగ్ర గిరిజన అభివృద్ధి సంస్థ ఉట్నూర్ ప్రాజెక్టు అధికారి మంద మకరందు, జిల్లా అటవీ అధికారి బాలమణి, కాగజ్‌నగర్, ఆసిఫాబాద్ డివిజన్ అటవీ అధికారులు భార్గవ్, అప్పయ్యలతో కలిసి వివిధ శాఖల పనులు, అటవీశాఖ అనుమతుల పురోగతిని సమీక్షించారు. భూముల రీ సర్వేలో రెవెన్యూ, అటవీ శాఖల మధ్య వివాదాస్పద భూములపై జాయింట్ సర్వే నిర్వహించి సమస్యలు పరిష్కరించాలని కలెక్టర్ సూచించారు. ఇందిరమ్మ ఇండ్లు, ప్రధానమంత్రి జన్ మన్ పథకం కింద మంజూరైన గృహ నిర్మాణాలను వేగవంతం చేయాలని, అటవీ అధికారులతో సమన్వయం చేసుకోవాలని ఆదేశించారు. లింగాపూర్ మండలంలో కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయం ప్రహరీ గోడ నిర్మాణం త్వరగా పూర్తి చేయాలని, గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో మంజూరైన బీటీ రోడ్లు, వంతెనలు, కల్వర్టు పనులకు అటవీ శాఖ అనుమతులు వేగంగా పొందాలని పేర్కొన్నారు. పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ ఆధ్వర్యంలోని రహదారులు, గ్రామపంచాయతీ భవనాలు, మండల సమాఖ్య భవనాలు, సీసీ రోడ్ల పనులను వేగవంతం చేయాలని, బీఎస్ఎన్ఎల్, జియో సెల్ టవర్ల నిర్మాణ అనుమతులు పొంది మారుమూల గ్రామాలకు నెట్‌వర్క్ సేవలు అందుబాటులోకి తేవాలని ఆదేశించారు.

# అఖిల భారత రైతు కూలీ సంఘం (ఏ.ఐ.కె.ఎం.ఎస్.) రాష్ట్ర 9వ మహాసభలపోస్టర్స్ ఆవిష్కరణ

### రమేష్ మాసాని ఆధ్వర్యంలో
### భీమారం మండలం పోలంపల్లి లో
### రైతులు నాయకులు ఆవిష్కరణ




భీమారం : మంచిర్యాల జిల్లా కేంద్రంలో సెప్టెంబర్ 8, 9 న జరిగే అఖిల భారత రైతు కూలీ సంఘం తెలంగాణ రాష్ట్ర 9వ మహాసభలను జయప్రదం చేయాలని ఏఐ కేఎంఎస్ స్టేట్ కమిటీ జిల్లా కమిటీ. పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా అఖిల భారత రైతు కూలీ సంఘం కడాల నక్క తిరుపతి మాట్లాడుతూ దేశంలో వ్యవసాయ రంగం తీవ్ర కష్టాలతో ఎదుర్కొంటోందని అన్నారు. రైతులకు పంటలకు గిట్టుబాటు ధరలు కల్పించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా విఫలమయ్యాయని, ఎరువులు, విత్తనాలు, పురుగుమందులు, డీజిల్, పెట్రోల్, విద్యుత్ తదితర సాగు ఖర్చులు విపరీతంగా పెరిగిపోయినా రైతు పండించిన పంటకు గిట్టుబాటు ధర దక్కడం లేదన్నారు. కౌలు రైతులకు పోడు భూమి రైతులు గుర్తింపు లేకపోవడం, రుణభారం పెరగడం, రైతుల ఆత్మహత్యలు కొనసాగుతుండడం ప్రభుత్వాలు రైతు వ్యతిరేక విధానాలకు నిదర్శనమని అన్నారు. వ్యవసాయ కూలీల పరిస్థితి కూడా అత్యంత దయనీయంగా మారిందని, గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి అవకాశాలు తగ్గిపోవడం, ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేయడం, కనీస వేతనాలు కూలీలకు అమలు కాకపోవడం వల్ల వ్యవసాయ కూలీలు జీవనోపాధి కోసం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. భూమిలేని పేదలకు భూమి పంపిణీ చేయాలని, వ్యవసాయ కూలీలకు ఏడాది పొడవునా ఉపాధి కల్పించాలని, కనీస వేతనాలను కచ్చితంగా అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. అమెరికాతో సహా ఇతర దేశాలతో కేంద్ర ప్రభుత్వం కుదుర్చుకుంటున్న విదేశీ స్వేచ్ఛ వాణిజ్య ఒప్పందాలు భారత వ్యవసాయ రంగానికి తీవ్ర నష్టం కలిగించే ప్రమాదం ఉందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఈ ఒప్పందాల కారణంగా విదేశాల నుంచి వ్యవసాయ ఉత్పత్తుల దిగుమతులు పెరిగి దేశీయ రైతులు పండించిన పంటలకు మార్కెట్ దెబ్బతింటుందని, గిట్టుబాటు ధరలు మరింత తగ్గే పరిస్థితి ఏర్పడుతుందని అన్నారు. కార్పొరేట్ సంస్థలకు లాభాలు చేకూర్చే ఇటువంటి వాణిజ్య విధానాలు రైతాంగ ప్రయోజనాలకు పూర్తిగా విరుద్ధమని పేర్కొన్నారు. రైతుల జీవనోపాధిని దెబ్బతీసే అమెరికాతో సహా ఇతర దేశాలతో కుదుర్చుకున్న వ్యవసాయ సంబంధిత విదేశీ వాణిజ్య ఒప్పందాలను వెంటనే రద్దు చేయాలని, దేశీయ వ్యవసాయాన్ని రక్షించే విధానాలను కేంద్ర ప్రభుత్వం అవలంబించాలని డిమాండ్.....,,చేశారు. ఈ నేపథ్యంలో సెప్టెంబర్ 8, 9 తేదీల్లో మంచిర్యాలలో జరగనున్న అఖిల భారత రైతు కూలీ సంఘం (ఏ.ఐ.కె.ఎం.ఎస్.) రాష్ట్ర 9వ మహాసభలు అత్యంత ప్రాధాన్యతను సంతరించుకున్నాయని ఆయన తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా రైతులు, వ్యవసాయ కూలీలు ఎదుర్కొంటున్న సమస్యలపై సమగ్రంగా చర్చించి, రైతు ఉద్యమాలను మరింత బలోపేతం చేసే కార్యాచరణను రూపొందిస్తామని చెప్పారు. మహాసభల్లో రైతులకు గిట్టుబాటు ధరల సాధన, రైతుల రుణమాఫీ, కౌలు రైతుల హక్కులు, భూమిలేని పేదలకు భూమి పంపిణీ, వ్యవసాయ కూలీల సమస్యలు, ఉపాధి హామీ చట్టం పటిష్ట అమలు, సాగునీటి సమస్యలు, ప్రభుత్వాల రైతు–కూలీ వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా చేపట్టాల్సిన ఉద్యమాలు, భవిష్యత్ రైతు–కూలీ పోరాటాల కార్యాచరణపై విస్తృతంగా చర్చించి నిర్ణయాలు తీసుకుంటామని తెలిపారు. ఈ సమావేశంలో ఏ ఐ కేఎంఎస్ జిల్లా నాయకులు స్టేట్ కమిటీ నాయకులు.లాల్ కుమార్, ఐ ఎఫ్ టి యు. డివిజన్ నాయకులు. రమేష్ మాసాని, నక్క మల్లేష్ , గోనెపెద్ద రాజు, నక్క రమేష్, జనగామ నవీన్, నక్క రాజన్న, గోన సంపత్, నక్క చిన్న రాజయ్య, చిట్యాల సమ్మయ్య, నక్క వేణు, నక్క సంపత్, నక్క సతీష్, తదితరులు సాయిరాంపాల్గొన్నారు.

# చేపల పెంపకంతో అదనపు ఆదాయం..
### లబ్ధిదారులకు చేప పిల్లల పంపిణీ



ఆసిఫాబాద్ : కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలోని సమీకృత కలెక్టరేట్ భవన సముదాయంలో గురువారం చేప పిల్లల పంపిణీ కార్యక్రమం జరిగింది. జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలోని వీబీజీ రామ్‌జీ పథకం కింద చేపట్టిన పంట కుంటలు, నీటి కుంటలు, ఊట కుంటలకు ప్రధానమంత్రి కేఏఎస్‌వై ద్వారా జల్ జీవిక స్వచ్ఛంద సంస్థ ఈ చేప పిల్లలను అందించింది. జిల్లా కలెక్టర్ కె.హరిత, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి దత్తారావుతో కలిసి లబ్ధిదారులకు చేప పిల్లలను పంపిణీ చేశారు. స్వయం సహాయక సంఘాల మహిళలు, ఉపాధి కూలీలు తమ వ్యవసాయ భూముల్లోని ఊట కుంటలు, నీటి కుంటలు, పంట కుంటల్లో చేపల పెంపకం చేపట్టి అదనపు ఆదాయంతో ఉపాధి అవకాశాలు మెరుగుపరచుకోవచ్చని కలెక్టర్ హరిత తెలిపారు. జల్ జీవిక స్వచ్ఛంద సంస్థ ముందుకు వచ్చి చేప పిల్లలను అందించడం అభినందనీయమని, లబ్ధిదారులు వీటిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

## బూరుగూడ పాఠశాలలో
# అదనపు కలెక్టర్ ఆకస్మిక తనిఖీ..
### నాణ్యమైన బోధనకు సూచనలు



ఆసిఫాబాద్ : కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా ఆసిఫాబాద్ మండలం బూరుగూడ గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలను జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) యువరాజ్ మర్మాట్ గురువారం ఆకస్మికంగా సందర్శించారు. తరగతి గదులు, విద్యార్థుల హాజరు పట్టికలు, బోధన తీరు, పాఠశాల పరిసరాలను పరిశీలించారు. విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో పాఠ్యాంశాలను సులభంగా బోధించాలని ఉపాధ్యాయులకు సూచించారు. చదువులో వెనుకబడిన విద్యార్థులను గుర్తించి అదనపు బోధన అందించి వారి అభ్యసన సామర్థ్యం మెరుగుపరచాలని పేర్కొన్నారు. ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారం విద్యార్థులకు పౌష్టికాహారం, నాణ్యమైన భోజనం అందేలా చర్యలు తీసుకోవాలని, ఆరోగ్యం, పరిశుభ్రతకు ప్రాధాన్యత ఇచ్చి పాఠశాల పరిసరాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచాలని ఆదేశించారు. విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి అవసరమైన వాతావరణాన్ని పాఠశాలలో కల్పించాలని తెలిపారు.

## అభ్యాస జూనియర్ కళాశాల
# ఫ్రెషర్స్ డే వేడుకలు ఘనంగా
**విద్యార్థులు క్రమశిక్షణ, పట్టుదలతో ఉన్నత లక్ష్యాలను సాధించాలి: కొక్కిరాల సురేఖ**






మంచిర్యాల,: మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 15వ డివిజన్‌లో గల మంచిర్యాల గార్డెన్‌లో అభ్యాస జూనియర్ కళాశాల ఆధ్వర్యంలో నిర్వహించిన ఫ్రెషర్స్ డే వేడుకలు ఘనంగా జరిగాయి. కార్యక్రమానికి మంచిర్యాల జిల్లా మాజీ డీసీసీ అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా విద్యార్థులు నిర్వహించిన వివిధ సాంస్కృతిక కార్యక్రమాలను ఆమె ఆసక్తిగా వీక్షించి, విద్యార్థులతో ఆత్మీయంగా ముచ్చటించారు. కొత్తగా కళాశాలలో అడుగుపెట్టిన విద్యార్థులకు ఫ్రెషర్స్ డే శుభాకాంక్షలు తెలిపారు. విద్యార్థి దశ ఎంతో కీలకమని, క్రమశిక్షణ, పట్టుదల, నిరంతర కృషితో ముందుకు సాగి ఉన్నత లక్ష్యాలను సాధించాలని సూచించారు. విద్యార్థుల ప్రతిభను అభినందిస్తూ, వారు భవిష్యత్తులో ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ ధర్ని మధుకర్, డిప్యూటీ మేయర్ సల్ల రమ్య–మహేష్, మార్కెట్ కమిటీ చైర్మన్ రామగిరి బానేష్, కార్పొరేటర్ చింతపండు శ్రీనివాస్, టీపీసీసీ సభ్యులు, నస్పూర్ పట్టణ ఇన్‌చార్జి నూకల రమేష్, కళాశాల కరస్పాండెంట్ రమణ, ప్రిన్సిపల్ ఆర్. శ్రీనివాస్, డైరెక్టర్లు సత్యనారాయణ రెడ్డి, డాక్టర్ సుధాతి–గిరీష్, మానయ్య, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# కెరమెరిలో కాంగ్రెస్ పార్టీ నాయకుల సమావేశం




ఆసిఫాబాద్ : కొమరం భీం ఆసిఫాబాద్ నియోజకవర్గం కెరమెరి మండల పార్టీ కార్యాలయంలో అజ్మీరా శ్యామ్ నాయక్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకుల సమావేశం జరిగింది. పార్టీ బలోపేతం, రాబోయే కార్యక్రమాల నిర్వహణ, ప్రజా సమస్యల పరిష్కారం తదితర అంశాలపై నాయకులు చర్చించారు. ప్రజలకు అండగా ఉంటూ కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేసేందుకు అందరూ సమన్వయంతో పనిచేయాలని నిర్ణయించారు. అజ్మీరా శ్యామ్ నాయక్ పార్టీ నాయకులకు దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో కెరమెరి మండల అధ్యక్షుడు జునైత్ ఖాన్, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ వెయ్యి రోజుల
# పాలన కార్యక్రమ సంబరాల ర్యాలీ



రెబ్బెన ; : రెబ్బెన మండల కేంద్రం లో డీసీసీ సవాల్అధ్యక్షురాలు సుగుణక్క ఆదేశాలు మేరకు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కేసరి కిషన్ గౌడ్ ఆధ్వర్యంలో గురువారం పార్టీ కార్యకర్తలు భారీ ర్యాలీ చేశారు. అనంతరం సంబరాలు నిర్వహించుకున్నారు.1000 రోజులో కాంగ్రెస్ పార్టీ ఎన్నో పథకాలు అమలు చేసిందనీ ఉన్నారు ముఖ్యంగా ఫ్రీ బస్సు, 2లక్షల, రుణమాఫీ, ఉచిత కరెంట్, రేషన్ కార్డు 5లక్షల ఇందిరమ్మ ఇల్లు , 500గ్యాస్ ఇంకా ఎన్నో పతకాలు అమలు చేసిందనీ అన్నారు. మరెన్నో పథకాలు చేపట్టిన టిఆర్ఎస్ పార్టీ ఏం చేసిందని అడుగుతుంది. అదే బిఆర్ఎస్ 10 సంవత్సరాలు పరిలించింది ఏం అభివృద్ధి చేసింది అని రెబ్బెన మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కేసరి కిషన్ గౌడ్ సవాల్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు పల్లె ప్రకాష్ రావు, అధికార ప్రతినిధి దుర్గం రవీందర్ ,కార్యవర్గ సభ్యులు చిన్న సోమశేఖర్, మోడెమ్ చిరంజీవిగౌడ్ నాయకులు మరియు కార్యకర్తలు తదితర నాయకులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ వెయ్యి రోజుల వ్యవసాయ
# విధ్వంసంపై బీఆర్ఎస్ పోరుబాట!



, రెబ్బెన : రాష్ట్రవ్యాప్తంగా బిఆర్ఎస్ పార్టీ పిలుపు మేరకు గురువారం కాంగ్రెస్ వెయ్యి రోజుల వ్యవసాయ విధ్వంసంపై బీఆర్ఎస్ పోరుబాట రైతు సదస్సు కార్యక్రమం రెబ్బెన మండలం గంగాపూర్ లో నిర్వహించారు. వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వ వెయ్యి రోజుల పాలనలో వ్యవసాయ రంగం పూర్తిగా విధ్వంసానికి గురైనందున రైతులకు మద్దతుగా ఈ కార్యక్రమం చేపట్టడం జరుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో రెబ్బెన సింగిల్ విండో చైర్మన్ సంజీవ్ కుమార్,వైస్ చైర్మన్ రంగు మహేష్, మరియు వివిధ గ్రామాల సర్పంచ్ లు భరద్వాజ్, ఉప సర్పంచ్ లు, మహిళా నాయకురాళ్ళు, బీ ఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు

# ఎస్ వి ఇంగ్లీష్ మీడియం స్కూల్లో కృష్ణాష్టమి వేడుకలు




రెబ్బెన ; : రెబ్బెన మండలంలోని ఎస్ వి ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ లో కృష్ణాష్టమి వేడుకలను ముందస్తుగా గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు కృష్ణాష్టమి పండుగ ప్రత్యేకతను తెలియజేశారు. అనంతరం ముఖ్య అతిథులుగా వచ్చిన రెబ్బెన గ్రామ సర్పంచ్ దుర్గం భరద్వాజ్ , ఉపసర్పంచ్ వరలక్ష్మి ,సహకార సంఘం వైస్ చైర్మన్ రంగు మహేష్ గౌడ్ లు ఉట్టి ఆటను ప్రారంభించారు. అనంతరం పిల్లలు ఎంతో ఆనందంగా ఉట్టి పండుగను సంతోషంగా ఆడుకున్నారు. పిల్లలు చేసిన సాంస్కృతిక నృత్యాలు అందరినీ ఆకట్టుకున్నాయి. అదేవిధంగా విద్యార్థులు కృష్ణుని వేషంలోనూ, సత్యభామ వేషంలోనూ వచ్చిన వేషాలు అందరిని సంతోషపరిచాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ దీకొండ విజయ్ కుమారి, బిఆర్ఎస్ నాయకులు దుర్గారావు, పాఠశాల ప్రిన్సిపాల్ దీకొండ సంజీవ్ కుమార్, ఉపాధ్యాయులు మంజు సురేష్, శ్రీనివాస్ ,నీలిమ, అరుణ, మల్లేశ్వరి ,మేఘన, రూప ,మహేందర్ లతోపాటు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# తిర్యాణి అడవుల్లో ఎలుగుబంట్ల దాడి
### మేకల కాపరికి తీవ్ర గాయాలు



తిర్యాణి. : మండలంలోని రొంపల్లి అటవీ ప్రాంతంలో గురువారం విషాదకర ఘటన చోటుచేసుకుంది. మేకలు మేపుతున్న ఓ వ్యక్తిపై మూడు ఎలుగుబంట్లు మూకుమ్మడిగా దాడి చేసి తీవ్రంగా గాయపరిచాయి. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం... రొంపల్లి పంచాయతీ పరిధిలోని నాయకపుగూడ గ్రామానికి చెందిన మోడితే శంకర్ (54) గురువారం మధ్యాహ్నం గ్రామ సమీపంలోని అటవీ ప్రాంతంలో మేకలు మేపుతున్నాడు. ఆ సమయంలో అకస్మాత్తుగా పొదల మాటునుంచి దూసుకొచ్చిన మూడు ఎలుగుబంట్లు అతడిపై ఒక్కసారిగా దాడి చేశాయి. బాధితుడు ప్రాణభయంతో గట్టిగా కేకలు వేయడంతో సమీపంలో ఉన్న తోటి పశువుల కాపరులు, రైతులు వెంటనే అప్రమత్తమయ్యారు. అందరూ కలిసి కర్రలతో శబ్దాలు చేస్తూ కేకలు వేయడంతో ఎలుగుబంట్లు అతడిని వదిలి అడవిలోకి పారిపోయాయి. ఈ దాడిలో తీవ్రంగా గాయపడిన శంకర్‌ను స్థానికులు హుటాహుటిన చెలిమల ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించారు. ప్రస్తుతం ఆయనకు వైద్యులు అత్యవసర చికిత్స అందిస్తున్నారు. అటవీ ప్రాంతాల్లో వన్యప్రాణుల సంచారం పెరిగిపోవడంతో సమీప గ్రామాల ప్రజలు, పశువుల కాపరులు తీవ్ర భయాందోళన వ్యక్తం చేస్తున్నారు. అటవీ శాఖ అధికారులు స్పందించి రక్షణ చర్యలు చేపట్టాలని గ్రామస్థులు కోరుతున్నారు.

# వీధి కుక్కల దాడిలో వృద్ధుడి మృతి



మంచిర్యాల,: వీధి కుక్కల దాడిలో 80 ఏళ్ల వృద్ధుడు మృతి చెందిన విషాద ఘటన మంచిర్యాల జిల్లా దండేపల్లి మండల కేంద్రంలో గురువారం చోటుచేసుకుంది. స్థానికుల వివరాల ప్రకారం.. మండల కేంద్రానికి చెందిన ఓరగంటి పోషం (80) వృద్ధాప్యం, అనారోగ్య సమస్యల కారణంగా కొంతకాలంగా మంచానికే పరిమితమయ్యాడు. ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఐదు వీధి కుక్కలు ఒక్కసారిగా ఇంట్లోకి ప్రవేశించి ఆయనపై దాడి చేసినట్లు తెలిపారు. కుక్కలు తీవ్రంగా దాడి చేయడంతో పోషం అక్కడికక్కడే మృతి చెందినట్లు సమాచారం. ఘటన విషయం తెలుసుకున్న స్థానికులు తీవ్ర దిగ్భ్రాంతికి గురయ్యారు. గత కొంతకాలంగా దండేపల్లి మండల కేంద్రంలో వీధి కుక్కల సంఖ్య విపరీతంగా పెరిగిందని, అవి గుంపులుగా సంచరిస్తూ ప్రజలను భయాందోళనకు గురిచేస్తున్నాయని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా చిన్నారులు, వృద్ధులు, మహిళలు బయటకు వెళ్లాలంటే భయపడుతున్న పరిస్థితి నెలకొందని పేర్కొన్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి వీధి కుక్కల నియంత్రణకు తక్షణ చర్యలు చేపట్టి, ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాలని గ్రామస్థులు కోరుతున్నారు.

## VVS లక్ష్మణ్?కు కీలక బాధ్యతలు

# గంభీర్ స్థానంలో కోచ్?గా మాజీ క్రికెటర్

**టీమ్ఇండియాలో లక్ష్మణ్‌కు కీలక బాధ్యతలు అప్పగించిన బీసీసీఐ  గంభీర్ స్థానంలో ఆసియా క్రీడలకు కోచ్ గా వెళ్లనున్న మాజీ**



జపాన్ వేదికగా జరగనున్న 2026 ఆసియా క్రీడలకు భారత్ సిద్ధమవుతోంది. ఈ క్రీడల్లో క్రికెట్ పోటీల్లో భారత్ పతకం సాధిస్తుందన్న అంచనాలు భారీగా ఉన్నాయి. సెప్టెంబర్ 24న పురుషుల క్రికెట్ మ్యాచ్ లు ప్రారంభంకానున్నాయి. ఈ పోటీలకు ఇప్పటికే బీసీసీఐ శ్రేయస్ అయ్యర్ నాయకత్వంలో జట్టును ఎంపిక చేసింది. అయితే రెగ్యులర్ హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్ మాత్రం ఆసియా క్రీడల కోసం జపాన్?కు వెళ్లడం లేదు. అతడి స్థానంలో టీమ్ఇండియాకు వీవీఎస్ లక్ష్మణ్ కోచ్?గా వ్యవహరించనున్నాడు. ఎందుకంటే  ఈ నెలలోనే భారత పరుషుల క్రికెట్ జట్టు ఆసియా క్రీడలతోపాటు వెస్టిండీస్?తో ద్వైపాక్షిక సిరీస్? కూడా ఆడాల్సి ఉంది. ఈ రెండు ఈవెంట్ల తేదీలు క్లాష్ అవుతున్నాయి. సెప్టెంబర్ 24న ఆసియా గేమ్స్ ఉండగా, ఇదేనెల 27న వెస్టిండీస్ తో వన్డే సిరీస్ ఆడాల్సి ఉంది. దీంతో భారత క్రికెట్ జట్టును రెండు వేర్వేరు వేదికల్లో బరిలోకి దించాల్సి ఉంటుంది. ఇందులో ప్రధాన జట్టు వెస్టిండీస్‌తో సిరీస్ ఆడుతుంది. మరోవైపు, అయ్యర్ నేతృత్వంలోని జట్టు ఆసియా క్రీడలలో భారత్‌కు ప్రాతినిధ్యం వహిస్తుంది. అయితే గంభీర్ మాత్రం ఇక్కడ టీమ్ఇండియా మెయిన్ జట్టుతోనే ఉండనున్నాడు. వెస్టిండీస్?తో వన్డే సిరీస్ ను పర్యవేక్షించనున్నాడు.  అందుకే మాజీ బ్యాటర్ వీవీఎస్ లక్ష్మణ్ ప్రధాన కోచ్‌గా బాధ్యతలు స్వీకరించనున్నాడు. లక్ష్మణ్‌తో పాటు సునీల్ జోషి, హృషికేష్ కనిత్కర్, శుభదీప్ ఘోష్ సహాయక సిబ్బందిలో  భాగంగా ఉంటారు. మరోవైపు, జట్టు సహాయక సిబ్బందిలో మరూఫ్ ఫజందర్ కీలక పాత్ర పోషిస్తారు. అథ్లెటిక్స్ తర్వాత, ఆసియా క్రీడల్లో భారత జట్టులో క్రికెట్?లోనే సహాయక సిబ్బంది అత్యధిక సంఖ్యలో ఉండనున్నారు. ఇక ఆసియా క్రీడలలో భారత జట్టు గ్రూప్ దశలో ఆడాల్సిన అవసరం లేదు. టీమ్ఇండియా నేరుగా క్వార్టర్ ఫైనల్స్‌కు అర్హత సాధించింది. భారత్?తోపాటు పాకిస్థాన్, శ్రీలంక, బంగ్లాదేశ్ కూడా నేరుగా క్వార్టర్ ఫైనల్స్‌కు చేరుకున్నాయి.

**ఆసియా క్రీడలకు భారత జట్టు :**

శ్రేయస్ అయ్యర్ (కెప్టెన్), అభిషేక్ శర్మ, సంజు శాంసన్ (వికెట్ కీపర్), ఇషాన్ కిషన్ (వికెట్ కీపర్), శివమ్ దూబే, తిలక్ వర్మ (వైస్ కెప్టెన్), నితీశ్ కుమార్ రెడ్డి, అక్షర్ పటేల్, వాషింగ్టన్ సుందర్, వరుణ్ చక్రవర్తి, రవి బిష్ణోయ్, జస్ప్రీత్ బుమ్రా, వరుణ్ చక్రవర్తి, వైభవ్ సూర్యవంశీ

## అగార్కర్ అందుకే రాలేదు..

## రోహిత్ విషయంలో మా స్పందన ఇదే బీసీసీఐ



భారత క్రికెట్ నియంత్రణ మండలి (బీసీసీఐ) సమీక్షా సమావేశం గురువారం ముంబైలో జరిగింది. టీమిండియా హెడ్‌కోచ్ గౌతం గంభీర్, బీసీసీఐ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ చీఫ్ వీవీఎస్ లక్ష్మణ్, వన్డే, టెస్టు జట్ల కెప్టెన్ శుబ్‌మన్ గిల్, టీ20 కెప్టెన్ శ్రేయస్ అయ్యర్ ఈ సమావేశానికి హాజరయ్యారు. అయితే, చీఫ్ సెలక్టర్ అజిత్ అగార్కర్ మాత్రం మీటింగ్‌కు రాలేదు. కాగా యూకే పర్యటనలో టీమిండియా ఘోర పరాభవాలు చవిచూసిన సంగతి తెలిసిందే. టీ20 సిరీస్‌లలో ఐర్లాండ్ చేతిలో 2-0, ఇంగ్లండ్ చేతిలో 4-0తో వైట్‌వాష్ అయిన భారత జట్టు.. ఇంగ్లండ్‌తో వన్డేల్లోనూ 1-2తో ఓటమిపాలైంది.

**రోహిత్ విషయంలో మరోసారి వదంతులు**

ఈ నేపథ్యంలో జూలైలోనే సమీక్షా సమావేశం నిర్వహించాల్సి ఉండగా.. శ్రీలంక పర్యటన కారణంగా వాయిదా పడింది. అయితే, గురువారం జరిగిన ఈ రివ్యూ మీటింగ్‌లోనే టీమిండియా దిగ్గజం రోహిత్ శర్మ భవితవ్యంపై కూడా చర్చ జరుగనుందనే వార్తలు వచ్చాయి.  వన్డే వరల్డ్‌కప్-2027 టోర్నీకి సెలక్టర్లు అతడి పేరును పరిగణనలోకి తీసుకోవడం లేదనే ఊహాగానాలు వినిపించాయి. రిటై ర్మెంట్ తీసుకునేలా అతడిపై ఒత్తిడి పెరిగిందనే రూమర్లు వినిపించాయి.

**ఆజ్యం పోయాలనుకోవడం లేదు**

ఈ విషయంపై బీసీసీఐ కార్యదర్శి దేవజిత్ సైకియా స్పందించారు. సమావేశం అనంతరం మాట్లాడుతూ.. "రోహిత్ శర్మ బాగా ఆడుతున్నాడు. వదంతులకు నేను ఆజ్యం పోయాలనుకోవడం లేదు. అతడు అన్ని మ్యాచ్‌లలోనూ మంచి ప్రదర్శనలు ఇస్తున్నాడు. ఇంతకంటే ఇంకేం కావాలి? చివరగా లార్డ్స్‌లో ఆడిన వన్డేలో అతడు 130-140 పరుగులు సాధించాడు. అయినా ఇంకా ఎందుకీ ప్రచారం? వదంతులు వ్యాప్తి చేసే వారికి నేను ఊతం ఇవ్వాలని అనుకోవడం లేదు" అని సైకియా పేర్కొన్నారు.   అయితే, వన్డే వరల్డ్‌కప్ టోర్నీలో రోహిత్‌ను కచ్చితంగా ఆడిస్తామని మాత్రం సైకియా చెప్పలేకపోయారు. దీంతో యాజమాన్యం తీరుపై అభిమానులలో మరోసారి సందేహాలు రేకెత్తాయి. ఇదిలా ఉంటే.. అజిత్ అగార్కర్ సమావేశానికి హాజరుకాకపోవడంపై కూడా సైకియా స్పందించారు. మీటింగ్ గురించి ముందుగా సమాచారం ఇవ్వలేకపోయామని.. అందుకే అగార్కర్ రాలేదని పేర్కొన్నారు.

## 'కెప్టెన్ మార్పు తథ్యం.. అతడికే పగ్గాలు ఇవ్వండి'



ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్)లో అత్యంత విజయవంతమైన జట్లలో చెన్నై సూపర్ కింగ్స్ ఒకటి. ముంబై ఇండియన్స్ తర్వాత ఐదుసార్లు చాంపియన్‌గా నిలిచిన జట్టు సీఎస్‌కే. టీమిండియా దిగ్గజం మహేంద్ర సింగ్ ధోని సారథ్యంలో సీఎస్‌కే ఈ ఘనత సాధించింది. అయితే, ధోని కెప్టెన్సీ బాధ్యతల నుంచి తప్పుకొన్న తర్వాత సీఎస్‌కే పరిస్థితి ఆగమ్యగోచరంగా మారింది. ధోని వారసుడిగా 2022లో రవీంద్ర జడేజాను ఎంపిక చేయగా.. వరుస ఓటములు నేపథ్యంలో మధ్యలోనే అతడు వైదొలిగాడు. దీంతో మరోసారి పగ్గాలు చేపట్టిన ధోని.. ఆ మరుసటి ఏడాది జట్టుకు ట్రోఫీ అందించాడు.

**పేలవ ప్రదర్శన**

ఆ తర్వాత రుతురాజ్ గైక్వాడ్ కెప్టెన్‌గా బాధ్యతలు తీసుకోగా.. అతడి సారథ్యంలో సీఎస్‌కే అనుకున్న ఫలితాలు రాబట్టలేకపోయింది. గత మూడు సీజన్లలో ఒక్కసారి కూడా ప్లే ఆఫ్స్ చేరలేకపోయింది. అంతేకాదు.. ఈ ఏడాది మరీ దారుణంగా ఎనిమిదో స్థానంలో నిలిచింది. ఇక గాయం వల్ల రుతు కూడా జట్టుకు చాలాసార్లు దూరమయ్యాడు. ఈ నేపథ్యంలో భారత మాజీ ఓపెనర్ సదగోపన్ రమేశ్ కీలక వ్యాఖ్యలు చేశాడు. కెప్టెన్‌గా రుతురాజ్‌ను తొలగించి.. అతడి స్థానంలో సంజూ శాంసన్‌కు బాధ్యతలు అప్పగించాలని సీఎస్‌కే యాజమాన్యానికి సూచించాడు.

**అత్యుత్తమ ఎంపిక అతడే**

"కెప్టెన్ విషయంలో మార్పు అనివార్యమని సీఎస్‌కే భావిస్తున్నట్లుగా ఉంది. ఒకవేళ అదే నిజమై.. కెప్టెన్‌ను మార్చాలనుకుంటే సంజూ శాంసన్ అత్యుత్తమ ఎంపిక అవుతాడు. అతడు అద్భుతమైన టీమ్ ప్లేయర్. నిజంగానే చెన్నై కెప్టెన్‌ను మార్చాల్సిన సమయం వచ్చింది. సంజూ పేరును పరిగణనలోకి తీసుకోండి. ఐపీఎల్‌లో కెప్టెన్‌గా 66 మ్యాచ్‌లు ఆడి 33 గెలిచిన ఘనత అతడిది. సంజూ సారథ్యంలో రాజస్తాన్ రాయల్స్ ఓసారి ఫైనల్ చేరింది. మరోసారి ప్లే ఆఫ్స్‌లో అడుగుపెట్టింది.

# శ్రీలంకకు రూ.188 కోట్ల నష్టం! ఛాంపియన్స్ ట్రోఫీ ఆతిథ్య హక్కులు మార్చినందుకే!

**2027 ఛాంపియన్స్ ట్రోఫీ ఆతిథ్య హక్కులు కోల్పోవడంతో శ్రీలంకకు భారీ ఆర్థిక నష్టం!- గతంలోనూ ఇలాంటి సంఘటనలే**



2027 మహిళల ఛాంపియన్స్ ట్రోఫీకి ఆతిథ్య హక్కులను కోల్పోవడంతో శ్రీలంక క్రికెట్ బోర్డు?కు ఆర్థికంగానూ భారీగా నష్టం జరిగినట్లు తెలుస్తోంది. అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్  తీసుకున్న ఈ నిర్ణయం వల్ల శ్రీలంకకు సుమారు 20 మిలియన్ల అమెరికన్ డాలర్ల (దాదాపు రూ. 188.95 కోట్లు) మేర నష్టం వాటిల్లే అవకాశం ఉందని 'శ్రీలంక డైలీ మిర్రర్' అనే వెబ్?సైట్ తమ కథనంలో పేర్కొంది. ఒక నివేదిక పేర్కొంది. అదెలాగంటే? ఐసీసీ తొలిసారిగా నిర్వహించనున్న మహిళల ఛాంపియన్స్ ట్రోఫీకి మొదట శ్రీలంకను ఆతిథ్య దేశంగా ఎంపిక చేయాలని భావించింది. ఒకవేళ ఆ దేశంలో టోర్నమెంట్ జరిగితే ఆర్థికంగా శ్రీలంకలో భారీగా బిజినెస్ అయ్యే అవకాశాలు ఉండేవి. టోర్నీ నేపథ్యంలో టూరిజం, వాణిజ్య కార్యకలాపాలు, హోటల్ బుకింగ్స్, హస్పిటాలిటీ, రవాణా ఇలా అనేక రంగాల్లో వ్యాపారం ఊపందుకునేది. ప్రపంచవ్యాప్తంగా ఉన్న క్రికెట్ అభిమానులు, ఆయా దేశాల బోర్డులు లంకలో పర్యటించేవాళ్లు. దీని ద్వారా దేశ ఆర్థిక వ్యవస్థకు ఆదాయం చేకూరేది. అటు లంక బోర్డుకు కూడా ఆతిథ్య హక్కుల ద్వారా ఐసీసీ నుంచి భారీ మొత్తం వచ్చేది.

**భారత్?కు హక్కులు**

అయితే నిబంధనలకు విరుద్ధంగా శ్రీలంక క్రికెట్ బోర్డులో ఆ దేశ ప్రభుత్వం జోక్యం చేసుకుంటుండడంతో ఐసీసీ బోర్డును హెచ్చరించింది. ప్రస్తుతం ప్రభుత్వం నియమించిన 'ట్రాన్స్‌ఫర్మేషన్ కమిటీ' ఆధ్వర్యంలో శ్రీలంక క్రికెట్ బోర్డు పాలన నడుస్తోంది. ఇలా కాకుండా, వీలైనంత త్వరగా బోర్డు సభ్యుల నియామకాలు చేపట్టి, దానిని స్వతంత్ర బోర్డుగా రెగ్యులరైజ్ చేయాలని ఐసీసీ ఆదేశించింది. కానీ, ఈ ప్రక్రియకు చాలా సమయం పట్టే అవకాశాలు ఉండడంతో శ్రీలంకను ఆతిథ్య హక్కుల రేసు నుంచి తప్పించింది. ఈ బాధ్యతలు భారత్?కు అప్పగించింది. ఐసీసీ తీసుకున్న ఈ నిర్ణయంతో భారీ ఆదాయాన్ని ఆశించిన శ్రీలంకకు ఎదురుదెబ్బగా మారింది.

**గతంలోనూ పలు సంఘటనలు**

శ్రీలంక ఐసీసీ టోర్నమెంట్ ఆతిథ్య హక్కులను కోల్పోవడం ఇదే మొదటిసారి కాదు. గతంలో, 2023లో ప్రభుత్వ జోక్యం కారణంగా శ్రీలంక క్రికెట్ బోర్డుపై నిషేధం విధించింది. ఆ తర్వాత 2024 పురుషుల అండర్- 19 ప్రపంచ కప్ ఆతిథ్య హక్కులను లంక నుంచి సౌతాఫ్రికాకు మార్చింది. ఇప్పుడు, మహిళల ఛాంపియన్స్ ట్రోఫీని కూడా శ్రీలంక నుంచి భారత్‌కు మార్చారు. క్రికెట్ బోర్డులో ప్రభుత్వ జోక్యం కారణంగా, మూడేళ్ల వ్యవధిలోనే శ్రీలంక మరో ఐసీసీ టోర్నమెంట్ ఆతిథ్య హక్కులను కోల్పోయింది. దీంతో ఆర్థికంగానూ నష్టం జరిగింది. కాగా, 2027 మహిళల ఛాంపియన్స్ ట్రోఫీకి భారత్ ఆతిథ్యం ఇస్తుందని ఐసీసీ మంగళవారం ప్రకటించింది. బోర్డు మీటింగ్ అనంతరం ఈ ప్రకటన వచ్చింది. ఈ టోర్నమెంట్ మ్యాచ్‌లు 2027 ఫిబ్రవరి 14 నుంచి 28 దాకా జరగనున్నాయి. ఈ టోర్నీలో మ్యాచ్?లు ముంబయి, వడోదర నగరాల్లో జరగనున్నాయి. తొలిసారిగా జరగనున్న ఈ మహిళల ఛాంపియన్స్ ట్రోఫీలో ఆస్ట్రేలియా, ఇంగ్లాండ్, భారత్, న్యూజిలాండ్, సౌతాఫ్రికా, శ్రీలంక జట్లు పాల్గొననున్నాయి. ఆరు జట్లు రౌండ్ రాబిన్ పద్ధతిలో ఒకదానితో ఒకటి తలపడతాయి.

# 'రిటైర్మెంట్‌కు రోహిత్ ఓకే అన్నాడా'- వైరల్ అవుతున్న కొత్త రిపోర్ట్!

**రోహిత్ భవిష్యత్తుపై బీసీసీఐ మీటింగ్- రిటైర్మెంట్‌కు ఒప్పుకున్నారంటూ కొత్త రిపోర్ట్- లార్డ్స్‌లో 138 పరుగులతో మారిన పరిస్థితి**



2027 వన్డే వరల్డ్ కప్‌కు ఇంకా ఏడాదికి పైగా సమయం ఉంది. కానీ టీమ్ఇండియా ఇప్పటి నుంచే ఆ టోర్నీ కోసం ప్లాన్స్ మొదలుపెట్టింది. ఇందులో రోహిత్ శర్మ భవిష్యత్తు ఎలా ఉండబోతుందన్నది ఇప్పుడు సందేహంగా మారింది. గురువారం జరిగే బీసీసీఐ మీటింగ్‌లో రోహిత్‌తో పాటు విరాట్ కోహ్లీ, రవీంద్ర జడేజా భవిష్యత్తుపైనా మాట్లాడే అవకాశం ఉంది. సరిగ్గా ఇదే సమయంలో రోహిత్ రిటైర్మెంట్‌కు సంబంధించి మరో టాక్ బయటకు వచ్చింది. ఈ ఏడాది జులైలో ఇంగ్లాండ్‌తో వన్డే సిరీస్ ముగిసిన తర్వాతే ఆయన తప్పుకోవడానికి సిద్ధమైనట్లు ఆ రిపోర్ట్ పేర్కొంది.

**రిటైర్మెంట్‌కు ఓకే అన్నాడా?**

ప్రస్తుతం వస్తున్న టాక్ ప్రకారం, సెలెక్షన్ కమిటీలోని ఓ సభ్యుడు రోహిత్‌తో ఆయన భవిష్యత్తు గురించి మాట్లాడినట్లు సమాచారం. అయితే ఆ వ్యక్తి చీఫ్ సెలెక్టర్ అజిత్ అగార్కర్ కాదని తెలుస్తోంది. సెలెక్టర్లు ఇక ముందుకు వెళ్లాలని భావిస్తున్నారనే విషయం రోహిత్‌కు చెప్పినట్లు తెలుస్తోంది. దీనిపై ఆయన కోపంగా ఉన్నప్పటికీ ఇంగ్లాండ్‌తో వన్డే సిరీస్ తర్వాత రిటైర్ అయ్యేందుకు అంగీకరించారని రిపోర్ట్ తెలిపింది. ఇక్కడ గమనించాల్సిన విషయం ఏంటంటే? రోహిత్ నుంచి దీనిపై ఎలాంటి అధికారిక ప్రకటన రాలేదు. సెలెక్షన్ కమిటీ కూడా ఆయనకు రిటైర్మెంట్ గురించి చెప్పినట్లు బయటకు వచ్చి ప్రకటించలేదు. ప్రస్తుతం నేషనల్ మీడియాలో మాత్రమే ఈ రకమైన వార్తలు ఊపందుకున్నాయి.

**లార్డ్స్‌లో ఆ ఒక్క ఇన్నింగ్స్!**

ఈ ఏడాది జులై 19న లార్డ్స్‌లో ఇంగ్లాండ్‌తో జరిగిన మూడో వన్డేకు ముందు రోహిత్ రిటైర్మెంట్‌పై చాలా వార్తలు వచ్చాయి. కానీ ఆ మ్యాచ్‌లో రోహిత్ 110 బంతుల్లో 138 పరుగులు చేశాడు. 17 ఫోర్లు, 5 సిక్సర్లు కొట్టిన రోహిత్, లార్డ్స్‌లో వన్డే సెంచరీ చేసిన భారత తొలి క్రికెటర్‌గా నిలిచాడు. భారత్ ఆ మ్యాచ్‌ను 27 పరుగుల తేడాతో ఓడిపోయినా రోహిత్ ఇన్నింగ్స్ తర్వాత రిటైర్మెంట్ రూమర్లకు ఫుల్?స్టాప్ పడినట్లే అని అప్పట్లో ఫ్యాన్స్ భావించారు. మ్యాచ్ తర్వాత కెప్టెన్ శుభ్‌మన్ గిల్ కూడా జట్టులో రోహిత్ రిటైర్మెంట్ గురించి ఎలాంటి చర్చలు జరగలేదని చెప్పాడు.

**బీసీసీఐ మీటింగ్‌లో ఏం మాట్లాడతారు?**

సెప్టెంబర్ 3న ముంబయిలో జరుగుతున్న బీసీసీఐ రివ్యూ మీటింగ్‌లో 2027 వన్డే వరల్డ్ కప్‌కు వెళ్లే ప్లాన్స్?పై మాట్లాడనున్నారు. కోచ్ గౌతమ్ గంభీర్, చీఫ్ సెలెక్టర్ అజిత్ అగార్కర్, వీవీఎస్ లక్ష్మణ్, బీసీసీఐ సెక్రటరీ దేవజిత్ సైకియా ఇందులో పాల్గొననున్నట్లు తెలుస్తోంది. ఆటగాళ్ల గాయాలు, అందుబాటు, వచ్చే ఏడాది వరల్డ్ కప్‌కు ఎవరిని కొనసాగించాలి? అనే విషయాలు ఇందులో ఉండనున్నాయి. రోహిత్‌తో పోలిస్తే విరాట్ కోహ్లీ, రవీంద్ర జడేజాపై ప్రస్తుతం అంత ఒత్తిడి లేదని పీటీఐ రిపోర్ట్ పేర్కొంది. అందుకే ఈ ముగ్గురిలో రోహిత్ భవిష్యత్తుపైనే ఎక్కువగా ఫోకస్ ఉండే అవకాశం కనిపిస్తోంది.

**రోహిత్ అనుభవం అవసరమే : జాంటీ**

మరోవైపు సౌతాఫ్రికా మాజీ క్రికెటర్ జాంటీ రోడ్స్ మాత్రం 2027 వరల్డ్ కప్‌లో రోహిత్ అనుభవం భారత్‌కు ఉపయోగపడుతుందని అభిప్రాయపడ్డాడు. వరల్డ్ కప్ లాంటి టోర్నీల్లో ఫామ్, ఫిట్‌నెస్ మాత్రమే కాకుండా ఒత్తిడిని ఎలా ఎదుర్కొంటారన్నది కూడా ముఖ్యమని చెప్పాడు. తాను నాలుగు వరల్డ్ కప్స్ ఆడిన అనుభవంతో ఆ ఒత్తిడి ఎలా ఉంటుందో తెలుసని వివరణ ఇచ్చాడు. అందుకే రోహిత్ లాంటి ఆటగాడు స్క్వాడ్‌లో ఉండటం ఒక బలమని అన్నాడు. విరాట్ కోహ్లీలో ఇప్పటికీ గెలవాలనే పట్టుదల ఉందని, ఛేజింగ్‌లో మ్యాచ్‌ను పూర్తి చేసే సామర్థ్యం ఆయనకు ఉందని జాంటీ చెప్పాడు.

**వరుసగా వన్డే సిరీస్?లు**

రోహిత్ ఇప్పటికే టీ20లు, టెస్టులకు రిటైర్మెంట్ ప్రకటించాడు. ప్రస్తుతం వన్డేల్లో మాత్రమే కొనసాగుతున్నాడు. అయితే వచ్చే మూడు నెలల్లో భారత్‌కు వరుసగా వన్డే సిరీస్?లు ఉన్నాయి. ఈనెల చివర్లో వెస్టిండీస్‌తో మూడు వన్డేలు, నవంబర్‌లో న్యూజిలాండ్‌తో ఐదు, డిసెంబర్‌లో శ్రీలంకతో మరో మూడు మ్యాచ్‌లు ఆడనుంది. దీంతో రోహిత్‌కు వరుసగా వన్డే మ్యాచ్‌లు ఆడే అవకాశం ఉంది.

# 107 దాటుతారా? ఆసియా గేమ్స్‌లో భారత్ ముందున్న పెద్ద టార్గెట్ ఇదే!

**హాంగ్‌జౌలో 107 పతకాలతో భారత్‌కు రికార్డు- సెప్టెంబర్ 19 నుంచి అక్టోబర్ 4 వరకు ఆసియా గేమ్స్- నీరజ్ చోప్రా లేకపోయినా బరిలో ఐదుగురు ఒలింపిక్ మెడలిస్టులు- క్రికెట్‌లో రెండు స్వర్ణాలను కాపాడుకునేందుకు భారత్**




ఒ జపాన్‌లోని ఐచి, నగోయా వేదికగా సెప్టెంబర్ 19 నుంచి అక్టోబర్ 4 వరకు ఆసియా గేమ్స్ జరగనున్నాయి. 45 దేశాలకు చెందిన క్రీడాకారులు 43 క్రీడల్లో పోటీపడనున్నారు. ఇక భారత్ గత ఆసియా గేమ్స్‌లో సాధించిన రికార్డును దాటుతుందా లేదా అనేది అందరిలో మెదులుతున్న ప్రశ్న. 2023 హాంగ్‌జౌ గేమ్స్‌లో భారత్ 28 స్వర్ణాలు, 38 రజతాలు, 41 కాంస్యాలతో మొత్తం 107 పతకాలు సాధించింది. ఆసియా గేమ్స్ చరిత్రలో భారత్‌కు ఇదే అత్యధికం. ఇప్పుడు జపాన్‌లో ఆ సంఖ్యను మరింత పెంచాలని భారత బృందం ఒక టార్గెట్ అయితే సిద్ధం చేసుకుంది. ఈసారి భారత్ నుంచి 503 మంది అథ్లెట్లు బరిలోకి దిగనుండగా, కోచ్‌లు, సపోర్ట్ స్టాఫ్‌తో కలిపి మొత్తం భారత బృందం 768 మందితో జపాన్‌కు వెళ్లనుంది.

**నీరజ్ లేడు ఐదుగురు ఒలింపిక్ మెడలిస్టులు**

జావెలిన్ స్టార్ నీరజ్ చోప్రా ఈసారి ఆసియా గేమ్స్‌లో అందుబాటులో లేడు. చీలమండ గాయం కారణంగా ఆయన టోర్నీ నుంచి తప్పుకున్నాడు. అయితే భారత్ తరఫున ఇప్పటికే ఒలింపిక్ పతకాలు గెలిచిన ఐదుగురు క్రీడాకారులు బరిలో ఉన్నారు. బ్యాడ్మింటన్‌లో పీవీ సింధు, షూటింగ్‌లో మను భాకర్, బాక్సింగ్‌లో లవ్లీనా బోర్గోహైన్, రెజ్లింగ్‌లో అమన్ సెహ్రావత్, వెయిట్‌లిఫ్టింగ్‌లో మీరాబాయి చాను లిస్టులో ఉన్నారు. అథ్లెటిక్స్‌లో అవినాష్ సాబ్లే, గుల్వీర్ సింగ్, జ్యోతి యర్రాజీ, మురళీ శ్రీశంకర్, అను రాణి లాంటి పేర్లు కూడా ఉన్నాయి.

**క్రికెట్‌లో రెండు జట్లూ డిఫెండింగ్ ఛాంపియన్లే**

హాంగ్‌జౌలో భారత్ పురుషుల, మహిళల క్రికెట్‌లో రెండు స్వర్ణాలు గెలిచింది. ఈసారి పురుషుల జట్టుకు శ్రేయస్ అయ్యర్ కెప్టెన్‌గా వ్యవహరించనున్నారు. అభిషేక్ శర్మ, సంజూ శాంసన్, ఇషాన్ కిషన్, తిలక్ వర్మ, అక్షర్ పటేల్, జస్ప్రీత్ బుమ్రాతో పాటు యువ బ్యాటర్ వైభవ్ సూర్యవంశీ కూడా జట్టులో ఉన్నాడు. మహిళల టీమ్‌ను హర్మన్‌ప్రీత్ కౌర్ నడిపించనున్నారు. స్మృతి మంధాన, షఫాలి వర్మ, దీప్తి శర్మ, రిచా ఘోష్ కూడా స్క్వాడ్‌లో ఉన్నారు. జెమీమా రోడ్రిగ్స్ హామ్‌స్ట్రింగ్ గాయంతో దూరం కావడంతో ఆమె స్థానంలో ప్రతికా రావల్‌కు అవకాశం వచ్చింది.

**హాకీలో గెలిస్తే ఒలింపిక్స్‌కు**

హాకీ టోర్నీకి ఈసారి మరో ప్రాధాన్యం కూడా ఉంది. పురుషుల, మహిళల విభాగాల్లో స్వర్ణం గెలిచే జట్లు 2028 లాస్ ఏంజెలెస్ ఒలింపిక్స్‌కు అర్హత సాధిస్తాయి. పురుషుల జట్టుకు హర్మన్‌ప్రీత్ సింగ్ కెప్టెన్. హార్దిక్ సింగ్, మన్‌ప్రీత్ సింగ్, అమిత్ రోహిదాస్, అభిషేక్ కూడా జట్టులో ఉన్నారు. మహిళల టీమ్‌కు సలీమా టేటే నాయకత్వం వహించనున్నారు. సవితా పునియా, నవనీత్ కౌర్, లాల్‌రెమ్సియామి, దీపిక కూడా ఎంపికయ్యారు. అందుకే హాకీలో పతకంతో పాటు ఒలింపిక్ బెర్త్ కూడా భారత్ ముందున్న మరో టార్గెట్.

**గేమ్స్‌కు ముందు కొన్ని ఎదురుదెబ్బలు**

స్క్వాడ్ ఎంపిక సమయంలో భారత్‌కు కొన్ని సమస్యలు కూడా ఎదురయ్యాయి. రెజ్లర్లు ముకుల్ దహియా, దీపాంశు డోపింగ్ ఉల్లంఘనల కారణంగా జట్టు నుంచి బయటకు వెళ్లారు. షూటర్ గౌరవ్ కుమార్ మసూరి కూడా డోపింగ్ కేసుతో చోటు కోల్పోగా, అతని స్థానంలో ఆకాశ్ భరద్వాజ్‌ను తీసుకున్నారు. స్పోర్ట్స్ మినిస్ట్రీ సెలెక్షన్ నిబంధనలను అందుకోలేదని షో జంపింగ్ జట్టును కూడా గేమ్స్ నుంచి తప్పించారు. టెన్నిస్‌లో సహజ యమలపల్లి, వైష్ణవి అడ్కర్, వైదేహి చౌదరి పేర్లు జట్టులో లేకుండా పోయాయి.

**ఇతర ఈవెంట్లలో భారత్ తరఫున వీళ్లు**

లక్ష్యసేన్: బ్యాడ్మింటన్ పురుషుల సింగిల్స్, టీమ్ ఈవెంట్ సాత్విక్‌సాయిరాజ్ రాంకిరెడ్డి, చిరాగ్ శెట్టి: పురుషుల డబుల్స్, టీమ్ ఈవెంట్ రుద్రాంక్ష్ పాటిల్: షూటింగ్ 10 మీటర్ల ఎయిర్ రైఫిల్, 50 మీటర్ల రైఫిల్ త్రీ పొజిషన్స్ ఈషా సింగ్: 10 మీటర్ల ఎయిర్ పిస్టల్, 25 మీటర్ల పిస్టల్ సచిన్ సివాచ్: బాక్సింగ్ పురుషుల 60 కిలోల విభాగం అనాహత్ సింగ్: స్క్వాష్ మహిళల సింగిల్స్, టీమ్ ఈవెంట్ అభయ్ సింగ్: స్క్వాష్ పురుషుల సింగిల్స్, టీమ్ ఈవెంట్ జోష్నా చినప్ప: స్క్వాష్ మిక్స్‌డ్ డబుల్స్, మహిళల టీమ్ ఈవెంట్ అదితి అశోక్, దీక్షా దాగర్: గోల్ఫ్ మహిళల వ్యక్తిగత స్ట్రోక్ ప్లే, టీమ్ ఈవెంట్ ధీరజ్ బొమ్మదేవర: ఆర్చరీ పురుషుల రికర్వ్, టీమ్ ఈవెంట్ జ్యోతి సురేఖ వెన్నం: ఆర్చరీ మహిళల కాంపౌండ్, టీమ్ ఈవెంట్ అంకిత భకత్: ఆర్చరీ మహిళల రికర్వ్, టీమ్ ఈవెంట్ ఈ లిస్టుతో పాటు మరెన్నో క్రీడల్లో భారత ఆటగాళ్లు బరిలోకి దిగనున్నారు. ఈసారి ఆసియా గేమ్స్ కోసం భారత్ నుంచి మొత్తం 503 మంది అథ్లెట్లకు స్పోర్ట్స్ మినిస్ట్రీ అనుమతి ఇచ్చింది. వీరిలో 269 మంది పురుషులు, 234 మంది మహిళలు ఉన్నారు. కోచ్‌లు, సపోర్ట్ స్టాఫ్, కంటింజెంట్ అధికారులను కూడా కలిపితే భారత బృందం మొత్తం 768 మందితో జపాన్‌కు వెళ్లనుంది. 36 క్రీడా విభాగాల్లో భారత అథ్లెట్లు పోటీపడనున్నారు.

Printed , Published and Owned by POLAGONI ALIVELU, and Printed at Smilys Online, 6-7-48, Vanasthalipuram, Shopping Complex, Rangareddy-500070. Telangana State and Published from 17-10-25, Plot No.H.No. 4-136/12, Turkayamjal Journalist Colony, Rangareddy501510, Telangana State. Editor: POLAGONI ALIVELU. PRGI No. TGTEL/25/A3190. Phone No: +91 7989151815